# పెద్దలకు ఓ రీతి..పేదలకు మరో రీతినా..?



**-బాధితులకు న్యాయం జరిగే వరకు పోరాటం**
**-అరుణోదయ విమలక్క**

**ప్రజాపక్షం/ ఖమ్మం :** పెద్దలకు ఓ రీతి, పేదలకు మరో రీతి అన్న చందంగా ఈ ప్రభుత్వం వ్యవహరిస్తుందని అరుణోదయ విమలక్క ఆరోపించారు. పెద్దలు ఆక్రమిస్తే క్రమబద్ధీకరణ చేస్తున్నారని పేదలు ఆక్రమిస్తే బలవంతంగా యుద్ధాన్ని తలపించే రీతిలో

మిగతా 2లో..

www.prajapaksham.in
# ప్రజాపక్షం
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్తంభాద్రి భద్రాద్రి
ఆదివారం | 01 | మార్చి | 2026
పేజీలు : 8

# జీ హుజూర్ అంటే ముప్పే

**-అత్యుత్సాహం ప్రదర్శిస్తే తప్పని చర్యలు**
**-అధికార ఆదేశాలతో కొట్టుకుపోతున్న నిబంధనలు**



**ప్రజాపక్షం/ ఖమ్మం :** తెలుగు రాష్ట్రాల్లో ఆయా పార్టీలు అధికారంలో ఉన్నప్పుడు ఉన్నతాధికారులు తీసుకుంటున్న చర్యలు, ఇప్పుడు వారు ఎదుర్కొంటున్న సమస్యలు సర్వత్రా చర్చనీయాంశమవుతున్నాయి. జీ హుజూర్ అంటే ముప్పు తప్పదని తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో ఐపిఎస్, ఐఏఎస్ అధికారులపై తీసుకుంటున్న చర్యలు రుజువు చేస్తున్నాయి. అధికార పార్టీ చెప్పింది మాత్రమే చేస్తే ఇప్పటి ఉన్నతాధికారుల మాదిరి ఇబ్బందులు పడక తప్పదని ప్రస్తుత పరిస్థితులు హెచ్చరిస్తున్నాయి. ఎవరు అధికారంలో ఉంటే వారు చెప్పింది చేయడం మాత్రమే కొంత మంది అధికారులకు అలవాటుగా మారింది. ఈ అలవాటు క్రమేపి విస్తరిస్తూ ప్రభుత్వ నిబంధనలు గాలికి కొట్టుకుపోతున్నాయి. ముఖ్యంగా రెవెన్యూ, పోలీస్ శాఖలో కొందరు వ్యవహరిస్తున్న తీరు ప్రజలను ఇబ్బందులు పెట్టడమే కాదు చాలా సందర్భాలలో ప్రభుత్వాన్ని సైతం చిక్కుల్లో పడేస్తున్నాయి. మంత్రులు ఏమి చెబుతున్నారో తెలియదు కానీ వారి అనుచరుల అడుగులకు చాలా మంది అధికారులు మడుగులు వత్తుతూ నిబంధనలను పక్కనపెట్టి వారు చెప్పింది మాత్రమే చేస్తున్నారు. ఈ అతి చాలా సందర్భాల్లో వికటించి ప్రజాప్రతినిధులకు చెటు తెచ్చిపెట్టింది. అప్పుడు బిఆర్ఎస్ అధికారంలో ఉన్నా ఇప్పుడు కాంగ్రెస్ అధికారంలో ఉన్నా అధికార పార్టీ చెప్పింది మాత్రమే చేసి ప్రజలను ఇబ్బందులు పెడుతున్నారు. గత ప్రభుత్వంలో ఓ పోలీస్ అధికారి అధికార పార్టీ నాయకుని అనుచరునిగా పనిచేసి ఆ శాసనసభ్యుని ఓటమికి పరోక్షంగా కారణమైన్న సంగతి ఖమ్మం జిల్లా ప్రజలకు విధితమే. పోలీస్ యూనిఫాంలో ఉండి రాజకీయ నాయకుని వాహనం నడుపుతూ ప్రజల కంటపడడంతో తీవ్ర చర్చనీయాంశమైంది. ఇప్పుడు కూడా ఎన్నికల సందర్భంగా ఓ పోలీస్ అధికారి భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో చేతిలో పిస్టల్ ఊపుతూ ఒక అభ్యర్థిని

మిగతా 2లో..



## వసతి గృహాల్లో
# నిలువెత్తు నిర్లక్ష్యం..!



**-బాలిక ప్రసవంపై తీవ్ర విమర్శలు**
**-పట్టించుకోని ఉన్నతాధికారులు**
**-తెలిసే మౌనంగా ఉన్నారా లేక తెలుసుకోలేకపోయారా**

**ప్రజాపక్షం/ ఖమ్మం/పాల్వంచ :** వసతి గృహాల నిర్వహణపై ఇప్పటికే తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. విద్యా బోధన, మౌలిక వసతులు అన్నింటికి మించి మెనూ అమలు ఎప్పుడో ఆటకెక్కినట్లు ఆరోపణలు వస్తున్నాయి. వసతి గృహాల్లో ఉండే విద్యార్థులు ఏమి చేస్తున్నారు, వారి ప్రవర్తన ఎలా ఉంది అన్న దానిపై అధికారులకు పట్టింపే లేదు. గతంలో అన్నపురెడ్డి పల్లిలో ఓ హాస్టల్‌లో గంజాయి సిగరెట్ల కలకలం బహిర్గతమైంది. ఇప్పుడు ఏకంగా వసతి గృహంలో ఉండే ఓ బాలిక ప్రసవించింది. అది కూడా ఇంటర్ పరీక్ష రాస్తూ, ఐదు నెలల గర్భిణీ అని పిండాన్ని పరిశీలించిన కొంత మంది వైద్యులు చెబుతున్నారు. వసతి గృహంలో ఉండే బాలిక ఐదు నెలల గర్భిణీగా ఉన్న గుర్తించలేకపోయారంటే విద్యార్థులకు వసతి గృహ అధికారులకు మధ్య ఉన్న దూరం ఏ స్థాయిలో ఉందో అవగతం చేసుకోవచ్చు. కారేపల్లి మండలంకు చెందిన ఓ బాలిక పాల్వంచ గిరిజన సంక్షేమ వసతి గృహంలో ఉంటూ ప్రైవేటు కళాశాలలో ఇంటర్ చదువుతుంది. దాదాపు 16 ఏళ్ల వయస్సు ఉండవచ్చు. ఫిబ్రవరి 27న ఇంటర్ పరీక్షలకు హాజరై పరీక్ష రాస్తూ మధ్యలో బాత్‌రూంకు వెళ్లినప్పుడు గర్భస్రావం జరిగింది. గర్భస్రావానికి కావాల్సిన మందులు వాడడం వల్ల ఈ పరిస్థితి ఎదురైనట్లు తెలుస్తుంది. మృత పిండం ఎవరికి కనిపించకుండా బాత్‌రూం బేషన్‌లో దాచిపెట్టింది. సమాచారాన్ని

మిగతా 2లో..

# కాంగ్రెస్ సర్కార్ రాక్షస క్రీడ



**-పాలకుల పతనానికి ఖమ్మం ఘటనే నాంది**
**-బిజెపి ఎంపి ఈటల రాజేందర్**

**ప్రజాపక్షం/ ఖమ్మం :** రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పేదలే లక్ష్యంగా కూల్చివేతలు చేపట్టి రాక్షస క్రీడ కొనసాగిస్తుందని బిజెపి నాయకులు, మల్కాజ్‌గిరి ఎంపి ఈటల రాజేందర్ ఆరోపించారు. పదికి తొమ్మిది స్థానాలు కట్టబెట్టిన ఖమ్మం జిల్లాలో కాంగ్రెస్ వ్యవహరిస్తున్న తీరు ఆ ప్రభుత్వ పతనానికి నాంది పలకనుందని ఆయన తెలిపారు. శనివారం ఆయన వెలుగుమట్ల బాధితులను పరామర్శించారు. వెలుగుమట్లలో నెలకొన్న పరిస్థితులను చూసి ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రానికి ఉప ముఖ్యమంత్రి, వ్యవసాయ మంత్రి,

మిగతా 2లో..

# జీ హుజూర్ అంటే ముప్పే

(మొదటిపేజీ తరువాయి)

ఉపసంహరించుకోమని బెదిరించిన ఘటన ఆ ప్రాంత ఎన్నికల ఫలితాలపై ప్రభావం చూపిందన్న ప్రచారం విస్తృతంగా జరిగింది. అధికార పార్టీ వ్యామోహంలో పడి ప్రజాప్రతినిధులను కూడా గౌరవించని పరిస్థితి కొందరి అధికారుల్లో నెలకొన్నది. మరో అధికారి పోలింగ్ సందర్భంగా వ్యవహరించిన తీరు రాష్ట్ర వ్యాప్తంగా చర్చనీయాంశమైంది. వైరా మున్సిపాలిటీ పరిధిలో ఓ డీలర్ ఒక విపక్ష పార్టీ అభ్యర్థికి మద్దతునిస్తున్నాడని స్వయంగా తహసీల్దార్ రంగంలోకి దిగి డీలర్‌ను దాదాపు బెదిరించినంత పని చేశారు. అధికార పార్టీ వైపు పనిచేయండి అంటూ సలహా ఇస్తూనే ఇబ్బందులు తప్పకపోవచ్చునని హెచ్చరించారు. ఇవి కేవలం ఎన్నికలప్పుడు మచ్చుకు కొన్ని ఘటనలు మాత్రమే. ఇక లెక్కింపు సందర్భంలో కట్టలు మార్చిన ఘనుల సంగతి చాలా మందికి తెలియకపోవచ్చు. కొందరు పోలీస్ అధికారులు అధికార పార్టీ నేతలకు వత్తాసు పలుకుతూ బాధితులనే నిందితులుగా మార్చిన ఘటనలు అనేకం చోటు చేసుకుంటున్నాయి. న్యాయ, అన్యాయాలు మరిచి కనీస విచారణ లేకుండానే దోషులుగా నిర్ధారించడం జరుగుతుంది. బోనకల్ మండలంలో ఓ అధికారి అధికార పార్టీ చెప్పింది తప్ప మరొకటి చేయడం లేదని కనీసం రైతుల అభిప్రాయాలకు తావివ్వడం కానీ, సమాచారం ఇవ్వడం కానీ లేదని మండల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇవి కేవలం మండల, డివిజన్ స్థాయి అధికారులే ఇలా చేస్తున్నారంటే పొరపాటే. ఉన్నతాధికారులు సైతం ఇదే రీతిగా వ్యవహరిస్తున్నారు. ముఖ్యంగా రాష్ట్ర వ్యాప్తంగా సంచలనంగా మారిన వెలుగుమట్ల భూ నిర్వాసితుల విషయంలోనూ ఇదే జరిగింది. గడిచిన దశాబ్ద కాలంలో అధికార పార్టీ వద్దన్నప్పుడు తొలగింపును నిలిపివేయడం, అధికార పార్టీ ఆదేశించినప్పుడు గుడిసెలను తొలగించడం జరిగిందని ఆరోపణలు వినవస్తున్నాయి. ఇది సత్యమేనన్న విషయాన్ని కొన్ని ఘటనలు రుజువు చేస్తున్నాయి. ఖమ్మం జిల్లాకు చెందిన ఓ ఉన్నతాధికారి ఓ సందర్భంలో వారు నన్ను ఇక్కడకు తీసుకు వచ్చారు వారు చెప్పింది చేయడం నా ధర్మమని వ్యాఖ్యానించారంటే అధికారుల పనితీరు ఏవిధంగా ఉందో ఆలోచించుకోవచ్చు. అధికార పార్టీకి కాస్త మొగ్గు చూపడం ఆది నుంచి వస్తున్నదే. కానీ అసలు నిబంధనలను పక్కనపెట్టి వీలైతే నిబంధనలను మార్చి మెప్పు కోసం కొందరు వ్యవహరిస్తున్న తీరే ఇప్పుడు ప్రజలకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తున్నది. అధికార యంత్రాంగంపై నమ్మకాన్ని కోల్పోయేలా చేస్తుంది. ఆ కొందరి ప్రవర్తనను మార్చాల్సిన బాధ్యత సంబంధిత ఉన్నతాధికారులపై, ఇటు ప్రజాప్రతినిధులపై ఉన్నది. ఇటీవల జిల్లాలో ఓ రాజకీయ పార్టీకి చెందిన వ్యక్తి ఏకంగా అధికారులతో సమీక్ష నిర్వహించారంటే అధికార యంత్రాంగం ఎంతగా జీ హుజూర్ అంటుందో తెలిసిపోతుంది. అరవింద్‌కుమార్ లాంటి ఐఏఎస్ అధికారులు నాయక్ లాంటి ఐపిఎస్ అధికారులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను చూసైనా అధికార యంత్రాంగంలో మార్పు రావాలి లేకపోతే ఎప్పటికైనా ముప్పు తప్పకపోవచ్చు.

## ముందస్తు ప్రణాళికతో నవమి ఏర్పాట్లు చేయాలి

**- జిల్లా కలెక్టర్ అంకిత్**



**ప్రజాపక్షం/కొత్తగూడెం :** ఈనెల 27,28 తేదీల్లో జరగనున్న శ్రీరామ నవమి, మహాపట్టాభిషేకం ఏర్పాట్లు ముందస్తు ప్రణాళికతో చేయాలని జిల్లా కలెక్టర్ అంకిత్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భక్తులకు అవసరమైన అన్ని రకాల సౌకర్యాలను సిద్ధ ంచేయాలని శనివారం నిర్వహించి టెలీ కాన్ఫిరెన్స్‌లో అధికారులకు దిశా నిర్ధేశం చేశారు. ఇందుకు సంబంధించి నేడు రాష్ట్ర రెవెన్యూ, సమాచార మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి భద్రాచలంలో పర్యటించి ఏర్పాట్లు పర్యవేక్షించనున్నారని తెలిపారు. అనంతరం క్షేత్రస్థాయి పర్యటనకు సంబంధించి సబ్ కలెక్టర్ మినాల్‌శ్రేష్ఠకు పలు సూచనలు చేశారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని గత అనుభవాలను ఆధారంగా చేసుకుని ఏర్పాట్లు సజావుగా చేయాలని, రక్షణ చర్యలుతో పాటు అత్యవసర విభాగాలు చురుకుగా పాల్గొనేలా చూడాలని అదేశించారు. ఏర్పాట్లలో ఏవైనా సమస్యలు తలెత్తితే వెంటనే తన దృష్టికి తీసుకురావాలని, ఎక్కడా ఎటువంటి లోటుపాట్లు లేకుండా భక్తులకు పరిపూర్ణ భక్తి భావాన్ని అందించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ ఆదేశించారు.

## గుడిసెలు వేసిన చోటనే ఇండ్లు నిర్మించి ఇవ్వాలి

**-శంకర్ నాయక్ డిమాండ్**

**ప్రజాపక్షం/ ఖమ్మం :** వెలుగుమట్లలో పేదలు నివాసాలు ఏర్పాటు చేసుకుంటే నిర్దాక్షిణ్యంగా కూల్చివేశారని కూల్చిన చోటనే పేదలకు ప్రభుత్వం ఇండ్లు నిర్మించి ఇవ్వాలని తెలంగాణ సర్వోదయ మండలి రాష్ట్ర అధ్యక్షులు రత్రావత్ శంకర్ నాయక్ డిమాండ్ చేశారు. శనివారం వెలుగుమట్లలో పర్యటించి పునరావాస కేంద్రాల్లో ఉన్న బాధితులను పరామర్శించారు. ప్రతి ఒక్కరిని పరామర్శించి ఇబ్బందులు, ఘటన పుర్వాపరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం అన్యాయంగా పేదలను రోడ్డున పడేసిందని భూదానోద్యమ నేత వినోబాబావే ఆలోచనలకు ఇది పూర్తి విరుద్ధమన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా భూదాన్ భూములను కనుగోని వాటి రక్షణకు తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇండ్లు కూల్చిన ప్రాంతంలోనే పేదలకు ఇండ్లు



నిర్మించకపోతే ఆందోళనను మరింత ఉధృతం చేస్తామన్నారు. ఐక్య పోరాటాలకు బాధితులు సిద్ధంగా ఉండాలని ఆయన సూచించారు.

## సైనిక్ స్కూల్ ఫలితాల్లో బ్రిలియంట్ విద్యార్థుల ఘన విజయం




**ప్రజాపక్షం/బూర్గంపాడు: 2026-27** విద్యా సంవత్సరానికి సంబంధించి ఇటీవల ప్రకటించిన సైనిక్ స్కూల్ ప్రవేశ పరీక్ష ఫలితాల్లో సారపాకకు చెందిన విద్యార్థులు ప్రతిభతో మెరిశారు. సారపాక బ్రిలియంట్ కోచింగ్ సెంటర్ నుండి ఆరుగురు విద్యార్థులు సైనిక్ స్కూల్‌లలో సీట్లు సాధించి బూర్గంపాడు మండలానికి జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చారు. ఎంపికైన విద్యార్థులు జె ఇందుజ, బి సంకల్ప్‌తేజ్, ఎం జస్వంత్, ఎస్ వేదాన్స్ రెడ్డి, ఎం విగ్నేష్, జి రిషిక్ నిశాంత్. గ్రామీణ ప్రాంతాల నుండి వచ్చిన విద్యార్థులు ఈ స్థాయి విజయం సాధించడం పలువురికి ప్రేరణగా నిలుస్తోంది. క్రమ బద్ధమైన శిక్షణ, అభ్యాస విధానం, విద్యార్థులపై వ్యక్తిగత శ్రద్ధ వంటి అంశాలు ఈ విజయానికి కారణమని విశ్లేషకులు తెలుపుతున్నారు. ముఖ్యంగా పోటీ పరీక్షలకు చిన్న వయస్సులోనే సరైన మార్గదర్శకత్వం లభిస్తే గ్రామీణ విద్యార్థులు కూడా జాతీయ స్థాయిలో రాణించగలరనే విషయాన్ని ఈ ఫలితాలు స్పష్టం చేస్తున్నాయి.

### ఛైర్మన్ అభినందనలు, భవిష్యత్ లక్ష్యాలు...

ఈసందర్భంగా బ్రిలియంట్ విద్యాసంస్థలు ఛైర్మన్, గురుబ్రహ్మ అవార్డు గ్రహీత డాక్టర్ బిఎన్ఆర్ విద్యార్థులను హృదయపూర్వకంగా అభినందించారు. ఇది కేవలం ఒక విజయం కాదు, గ్రామీణ విద్యార్థుల సామర్థ్యానికి నిదర్శనమని, భవిష్యత్తులో కూడా ఉన్నత చదువులు చదివి మంచి ర్యాంకులు సాధించి తల్లిదండ్రులకు, ఊరికి మంచి పేరు తీసుకురావాలని ఆయన ఆకాంక్షించారు.

## పెద్దలకు ఓ రీతి..పేదలకు మరో రీతినా..?

(మొదటిపేజీ తరువాయి)

పోలీసులు మోహరించి వీధుల్లోకి నెట్టివేస్తున్నారని ఆమె తెలిపారు. శనివారం భూదాన్ భూముల్లో పేదల ఇండ్లను కూల్చిన స్థలాన్ని పరిశీలించారు. బాధితులతో ఆమె మాట్లాడారు. ఈ సందర్భంగా విమలక్క మాట్లాడుతూ రెక్కాడితే కానీ డొక్కాడని వారు తలదాచుకునేందుకు నివాసాలను ఏర్పాటు చేసుకుంటే ఆగమేఘాల మీద కూల్చాసిన అవసరం ఏముందని ఆమె ప్రశ్నించారు. భూదాన్ భూముల్లో ఇండ్లు కట్టుకుంటే ఎందుకు కూల్చాల్సి వచ్చిందని ఆమె ప్రశ్నించారు. ఎక్కడైతే ఇండ్లను కూల్చారో అక్కడే అర్హులైన పేదలందరికీ ఇండ్లు నిర్మించి ఇవ్వాలని ఆమె డిమాండ్ చేశారు. లేని పక్షంలో పేదల పక్షాన పోరాటానికి సిద్ధమని ఆమె ప్రకటించారు. టిటిడిసి, అంబేద్కర్ భవన్‌లో ఉన్న బాధితులను పరామర్శించి ఓదార్చారు. విమలక్క వెంట స్పర్శ భాస్కర్, అరుణోదయ మల్సూర్, కొమ్ము రమేష్, న్యాయవాది మేకల సుగుణారావు ఉన్నారు.

## కాంగ్రెస్ సర్కార్ రాక్షస క్రీడ

(మొదటిపేజీ తరువాయి)

రెవెన్యూ మంత్రి ఉండగా ఈ దారుణ ఘటన చోటు చేసుకోవడం శోచనీయమన్నారు. సురక్షితమైన పాలనను అందిస్తారని ప్రజలు ఆశపడితే చివరకు అహంకారంతో పేదలను లక్ష్యంగా చేసుకుని కూల్చివేతలు చేపట్టారని ఆయన తెలిపారు. రాష్ట్ర రాజధానిలో హైడ్రా పేరుతో కూల్చివేతలు సాగిస్తూ ఖమ్మంలోనూ భయానక వాతావరణాన్ని సృష్టించారని ఆయన తెలిపారు. బతుకుదెరువు కోసం వచ్చిన వారిని పెయిడ్ ఆర్టిస్టుల్లా అభివర్ణిస్తారా అని ఆయన ప్రశ్నించారు. దానం చేసిన భూమిలో పేదలకు ఉండే హక్కు లేదా అని రాజేందర్ ప్రశ్నించారు. ఎందుకు ఇంత కక్షపూరితంగా వ్యవహరించాల్సి వచ్చిందో అధికారులు కాంగ్రెస్‌కు చెందిన మంత్రులు సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. ఎక్కడ కూల్చారో అక్కడే పేదలకు డబుల్‌బెడ్‌రూం ఇండ్లు నిర్మించి ఇవ్వాలని రాజేందర్ డిమాండ్ చేశారు. పేదల బతుకును బుగ్గి చేసిన ఈ ప్రభుత్వానికి తగు రీతిలో సమాధానం చెప్పాలన్నారు. అన్ని విధాలా బిజెపి అండగా నిలుస్తుందని ఆయన హామీ ఇచ్చారు. బిజెపి నేతలకు బాధితులు తమ ఆవేదనను తెలిపారు. జరిగిన ఘటనను వివరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు ఎన్. కోటేశ్వరరావు, దేవకి వాసుదేవరావు, గల్లా సత్యనారాయణ, సుబ్బారావు, రవి రాథోడ్, విజయ్‌రాజు, నున్నా రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## వసతి గృహాల్లో నిలువెత్తు నిర్లక్ష్యం

(మొదటిపేజీ తరువాయి)

కొంత మంది ప్రిన్సిపాల్‌కు అందజేయడంతో పోలీసులు రంగప్రవేశం చేశారు. సంఘటన స్థలాన్ని పరిశీలించి బాలికను ఆసుపత్రికి తరలించారు. పిండానికి శనివారం పోస్ట్‌మార్టం నిర్వహించారు. విద్యార్థుల ప్రవర్తనను నిరంతరం గమనిస్తూ గాడితప్పినప్పుడు హెచ్చరించాల్సిన సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్లే ఇటువంటి పరిణామాలు చోటు చేసుకున్నాయి. పసితనంలోనే వ్యామోహానానికి గురై సర్వం అర్పించి గర్భం దాల్చి ఇప్పుడు పోలీస్ కేసును ఎదుర్కొవాల్సిన పరిస్థితి తీసుకు వచ్చింది. సంక్షేమ గృహాల్లో ఉండే వారికి సిబ్బందే తల్లి, తండ్రిగా అలానా పాలనా చూసుకోవాల్సిన అవసరం ఉంది. ఇందుకు కారకుడైన యువకునిది ధ్వకునిది మండలం అని ప్రాథమిక సమాచారం. ఈ ప్రసవం ఒక్కసారిగా సంక్షేమ గృహాల్లో ఉండే విద్యార్థుల తల్లిదండ్రులను ఉలిక్కిపడేలా చేసింది. మా పిల్లలకు ఎంత మేరకు రక్షణ అన్న మీమాంసలో పడేలా చేసింది. సంక్షేమ వసతి గృహాలకు సంబంధించిన ఉన్నతాధికారులు, క్షేత్రస్థాయి అధికారుల పర్యవేక్షణ లేకపోవడమే ఇటువంటి పరిణమాలు చోటు చేసుకుంటున్నాయి. ప్రభుత్వ వసతి గృహాలపై ఇప్పటికైనా ప్రత్యేక చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. కేవలం విద్యార్థుల సంఖ్య, మెనూ అమలు అనే విషయాలను పేపర్లపై చూస్తూ సంతకాలు చేసే ఉన్నతాధికారులు ఇప్పటికైనా క్షేత్ర స్థాయిలో పరిశీలనలు జరిపి విద్యార్థులపై నిరంతర పర్యవేక్షణ ఉండడంతో పాటు వార్డెన్లు ఏమి చేస్తున్నారో తెలుసుకోవాల్సిన అవసరం ఉంది. ఈ ఘటన సంక్షేమ వసతి గృహాలకు ఓ మచ్చను తెచ్చిపెట్టింది.

## ఎమ్మెల్యే రాందాస్‌నాయక్‌ని మర్యాదపూర్వకంగా కలిసిన కౌన్సిలర్ శైలజ



**ప్రజాపక్షం/వైరా:** వైరా ఎమ్మెల్యే రాందాస్‌నాయక్‌ను ఖమ్మంలో ఆయన నివాసం వద్ద వైరా మున్సిపాలిటీ 15 కౌన్సిలర్ నల్లమోతు శైలజ సురేష్ దంపతులు, సిపిఐ వైరా నియోజకవర్గ ఇంచార్జి యర్రా బాబు వైరా మండల కార్యదర్శి యామాల గోపాలరావు, దిద్దిపూడి పార్టీ కార్యదర్శి మాచర్ల నాగభూషణం, శాఖ సభ్యులు చెరుకుపల్లి రాము మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా 15వ వార్డు కౌన్సిలర్ నల్లమోతు శైలజ, సురేష్ వార్డు అభివృద్ధికి నిధులు కేటాయించి సహకరించాలని కోరగా ఎమ్మెల్యే రాందాస్‌నాయక్ సానుకూలంగా స్పందించి అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు.

## వైరాలో ఘనంగా టైలర్స్‌డే వేడుకలు



**ప్రజాపక్షం/వైరా:** వైరా మండల కేంద్రమైన వైరా మున్సిపాలిటీలో టైలర్స్‌డే వేడుకలు శనివారం అత్యంత వైభవంగా జరిగాయి. వైరా టైలర్స్ యూనియన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి నియోజకవర్గ పరిధిలోని టైలర్లు భారీ సంఖ్యలో తరలివచ్చారు. తమ వృత్తి నైపుణ్యాన్ని చాటుతూ ఐకమత్యమే లక్ష్యంగా సాగిన ఈ ర్యాలీ స్థానిక గాంధిచౌక్ వరకు కొనసాగింది. అనంతరం గాంధీచౌక్ సెంటర్‌లో యూనియన్ ప్రతినిధులు ఘనంగా జెండా ఆవిష్కరణ చేశారు.

# రెజొనెన్స్‌లో జాతీయ సైన్స్ దినోత్సవం

ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ : ఖమ్మం నగరంలోని శ్రీనగర్ కాలనీలో గల స్టెమ్‌స్పార్క్ రెజొనెన్స్ పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. శనివారం జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా ఇంజీనీయస్ 2026 కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గ్యాస్ట్రో ఎంట్రాలజిస్ట్ డాక్టర్ సునీల్‌కుమార్ జంగాల, పాఠశాల డైరెక్టర్ కొండా శ్రీధర్‌రావు లు పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ సునీల్‌కుమార్ మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచి సైన్స్ పట్ల అవగాహన కలిగి నూతన ఆవిష్కరణలకు సిద్ధం కావాలన్నారు. 1928 ఫిబ్రవరి28న రామన్ ఎఫెక్ట్ కనుగొన్న సందర్భంగా నేషనల్ సైన్స్ డేను జరుపుకుంటున్నామని తెలిపారు. 1930లో సర్ సివి రామన్ భౌతిక శాస్త్రంలో రామన్ ఎఫెక్ట్ ఆవిష్కరణకు నోబెల్ బహుమతి పొందారని తెలిపారు. పాఠశాల డైరెక్టర్ కొండా శ్రీధర్‌రావు మాట్లాడుతూ వైజ్ఞానిక రంగంలో ఆసియాలో మొదటి నోబెల్ బహుమతి అందుకున్న, భారతరత్న అందుకున్న భారతదేశ విజ్ఞాన యోధుడు సర్ సివి రామన్ అన్నారు. 2026 నేషనల్ సైన్స్ డే థీమ్‌గా వికసిత్ భారత్ నిర్మాణంలో మహిళ శాస్త్రవేత్తలు అనే థీమ్‌ను విద్యార్థులకు వివరించారు. సైన్స్ అనేది ప్రతి వ్యక్తి



జీవితంలో కీలకమైందన్నారు. నూతన ఆవిష్కరణల వైపు ఆలోచింపజేస్తూ ప్రయోగాత్మకంగా రుజువు చేయుటకు స్టెమ్‌స్పార్క్ రెజొనెన్స్ పాఠశాల ప్రోత్సహిస్తుందన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సైన్స్‌ఫెయిర్‌ను వారు తిలకించి అభినందనలు తెలిపారు. క్విజ్, సైన్స్‌ఫెయిర్‌లో ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు, సర్టిఫికెట్లను అందించారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్‌బిఐటిలో ముగిసిన ఏఐ ఎంబెడెడ్ వర్క్‌షాప్




ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ : సాఫ్ట్‌వేర్ రంగం కేవలం ప్రోగ్రామింగ్‌కు మాత్రమే పరిమితం కాదని హార్డ్‌వేర్ రంగంలో సైతం తన స్థానాన్ని సుస్థిర పర్చుకుందని ఎస్‌బిఐటి కళాశాల ఛైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు. కళాశాలలో ఐదు రోజుల పాటు నిర్వహించిన ఎంబెడెడ్ ఎఐ వర్క్‌షాప్ శనివారం ముగిసింది. ఈ ముగింపు కార్యక్రమంలో గుండాల కృష్ణ పాల్గొని మాట్లాడుతూ ఎంబెడెడ్ సి ద్వారా ఇప్పటికే ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్ రంగంలో సాఫ్ట్‌వేర్ ప్రోగ్రామింగ్ వాడుకలో ఉన్నప్పటికీ కొత్తగా మైక్రో కంట్రోలర్స్‌లో కృత్రిమమేథాను అనుసంధానించడం ద్వారా నూతన అధ్యయనానికి నాంది పలికిందన్నారు. ముఖ్య అతిథి కెర్నల్ మాస్టర్స్ ఫౌండర్ డైరెక్టర్ బి. కిషోర్‌కుమార్ మాట్లాడుతూ కేవలం రవాణా రంగంలో గాక వైద్య రంగంలో కూడా రోబోటిక్ సర్జరీలలో సైతం ఎంబెడెడ్ ఆర్టిఫిషీయల్ ఇంటిలిజెన్స్ వినియోగంలో ఉందన్నారు. సూక్ష్మ మైన చిప్ నుండి అంతరిక్ష పరిశోధనల వరకు ఈ టెక్నాలజీ ఉపయోగపడుతుందన్నారు. కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా॥ బి. ధాత్రి మాట్లాడుతూ ఈసిఈ, ఈఈఈ విభాగాలు సంయుక్తంగా నిర్వహించిన వర్క్‌షాపులో విద్యార్థులకు ఇంటిగ్రేటెడ్ చీప్స్‌లో ప్రోగ్రామింగ్‌పై అవగాహన కల్పించామన్నారు. సెల్ఫ్ డ్రైవింగ్ కార్, ఐవోటి ఇండస్ట్రీయల్, రోబోటిక్స్ సెమికండక్టర్ రంగాల్లో హార్డ్‌వేర్‌తో కంప్యూటర్ ప్రోగ్రామింగ్ ఎలా వినియోగంలో ఉందో ప్రాక్టికల్‌గా వివరించగలిగామన్నారు. కంప్యూటర్ ప్రోగ్రామింగ్ మనిషి దైనందిన వ్యవహారాలను సులభతరం చేసిందని హార్డ్‌వేర్‌కు జోడించడంతో జీవన శైలి సులభతరమైందని కళాశాల వైస్ ఛైర్మన్ కె. శ్రీచైతన్య తెలిపారు. ప్రిన్సిపాల్ రాజ్‌కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు కేవలం సాఫ్ట్‌వేర్ వైపే గాక వివిధ టెక్నాలజీలను మిళితం చేసే ఆలోచన చేయాలన్నారు. నేటి సమాజంలో ప్రతి రంగంలో కృత్రిమమేథా తప్పనిసరైందన్నారు. సాఫ్ట్‌వేర్, హార్డ్‌వేర్ రెండు రంగాల్లో విద్యార్థులు ఉద్యోగాలకు సిద్ధంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అకాడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్‌కుమార్, గంధం శ్రీనివాసరావు, ఎవివి శివప్రసాద్, నాగరాజు, హెచ్‌వోడిలు అమిత్‌బిందాజ్, చరణ్‌సింగ్ పాల్గొన్నారు.

# టైలర్స్‌కు అన్ని విధాలా అండగా ఉంటాం..

## ఎమ్మెల్యే డా. మట్టా రాగమయి దయానంద్

ప్రజాపక్షం/సత్తుపల్లి: టైలర్స్‌కు అన్ని విధాలుగా అండగా ఉంటామని, తమ నుండి పూర్తి సహాయ సహకారాలు ఉంటాయన్నారు సత్తుపల్లి శాసనసభ్యులు డా.మట్టా రాగమయి దయానంద్. శనివారం పట్టణంలో టైలర్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. సత్తుపల్లి టైలర్స్ యూనియన్ అధ్యక్షుడు ఉమామహేశ్వరరావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో యూనియన్ సభ్యులు ఉత్సాహంగా పాల్గొన్నారు. వేడుకల సందర్భంగా పట్టణంలో టైలర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం కళాభారతి వేదికగా ఏర్పాటు చేసిన సభకు సత్తుపల్లి శాసనసభ్యురాలు డా. మట్టా రాగమయి దయానంద్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా టైలర్స్‌కు టైలర్స్ డే శుభాకాంక్షలు తెలియజేసిన ఆమె, టైలర్ల అభ్యున్నతికి అన్ని విధాలుగా అండగా నిలుస్తామని హామీ ఇచ్చారు. వారి ప్రధాన సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు అవసరమైన ప్రణాళికలు రూపొం




దిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు ఎమ్మెల్యేకు పలు సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. టైలర్స్ కోసం కమ్యూనిటీ హాల్ నిర్మాణం, ఇండ్ల స్థలాల కేటాయింపు, గృహ నిర్మాణం, టైలర్స్ షాపులకు ఉచిత విద్యుత్ సరఫరా వంటి డిమాండ్లను వినతిపత్రంలో ప్రస్తావించారు. ఈ కార్యక్రమంలో టైలర్స్ యూనియన్ నాయకులు ఇమామ్, వెంకటాచారి, అల్లాడి రాము, సతీష్, ఖమ్మంపాడు శీను, మహమూద్, డీఎన్ చారి తదితరులు పాల్గొన్నారు.

# ఇంటి వద్దకే సీతారాముల కళ్యాణ తలంబ్రాలు

ప్రజాపక్షం/సత్తుపల్లి: శ్రీరామనవమి సందర్భంగా భద్రాచలంలో జరగబోయే శ్రీ సీతారామ చంద్రుల కళ్యాణోత్సవ ముత్యాల తలంబ్రాలను భక్తుల ఇంటి వద్దకు కేవలం రూ. 151/లకే అందజేయనున్నట్లు సత్తుపల్లి డిపో మేనేజర్ గురిజాల లక్ష్మీనారాయణ తెలిపారు. శనివారం డిఎం కార్యాలయం నందు తలంబ్రాల పోస్టర్‌ను ఆవిష్కరించిన అనంతరం ఆయన మాట్లాడుతూ సుదూర ప్రాంతాల నుండి భద్రాచలం వెళ్ళలేని భక్తుల సౌకర్యార్థం టీజీఎస్ఆర్టిసి లాజిస్టిక్స్ ద్వారా ముత్యాల తలంబ్రాలను భక్తుల ఇంటి వద్దకు చేరవేస్తున్నట్లు డిపో మేనేజర్ తెలిపారు. సత్తుపల్లి డిపో పరిధిలో ముత్యాల తలంబ్రాలు కావలసినవారు ఆన్లైన్ ద్వారా డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ.టిజిఎస్ఆర్టిసిలాజిస్టిక్స్.జిఓవి.ఇన్ లో బుకింగ్ చేసుకోవచ్చునన్నారు. అదే విధంగా ఆర్టీసీ లాజిస్టిక్స్ కౌంటర్ లలో కూడా సంప్రదించవచ్చునని తెలిపారు. మరిన్ని వివరాలకు సత్తుపల్లి 9154298585 , 7981790551, అశ్వారావుపేట 7337072844, విఎం బంజర 8185851075, కల్లూరు 8688972823, అన్నపురెడ్డిపల్లి 9701573644 నంబర్లకు ఫోన్ చేసి కూడా బుకింగ్ చేసుకోవచ్చన్నారు. సత్తుపల్లి డిపో పరిధిలోని భక్తులందరూ ఈ సదా అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మెకానికల్ ఇంజనీర్ సాహితి, ఏడీసీలు ఇజ్రాయిల్, అప్పారావు, ఆఫీస్ సిబ్బంది బాబురావు, కోటేశ్వరరావు, వి బి ఓ ఆనందరావు, కార్గో డిపో మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ ఎస్కె. మునీర్ పాషా తదితరులు పాల్గొన్నారు.



# కరాటే ఛాంపియన్‌షిప్ బ్రోచర్ ఆవిష్కరణ

ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ : ఖమ్మం నగరంలోని త్రివేణి టాలెంట్ స్కూల్‌లో రెండు రాష్ట్రాల కరాటే ఛాంపియన్‌షిప్ పోటీలకి సంబంధించి బ్రోచర్‌ను శనివారం ఆవిష్కరించారు. ఈ బ్రోచర్ ఆవిష్కరణ కార్యక్రమంలో టోర్నమెంట్ చీఫ్ ఆర్గనైజర్ వినోద్ మాట్లాడుతూ రెండు తెలుగు రాష్ట్రాల కరాటే ఛాంపియన్ షిప్ పోటీలు వచ్చే నెల 15న ఖమ్మం నగరంలోని బైపాస్ రోడ్డులోని ఎంబి గార్డెన్స్‌లో జరుగుతుందని తెలిపారు. ఈ పోటీలకు ముఖ్య అతిథిగా కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు తుమ్మల యుగంధర్ పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో త్రివేణి పాఠశాలలోని కరాటే విద్యార్థులతో పాటు మిగిలిన పాఠశాలల విద్యార్థులు కూడా పాల్గొని విజేతలుగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ రాజేంద్రప్రసాద్, కరాటే కోచ్ వీరన్న, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.




# వాసవీ క్లబ్ ఆధ్వర్యంలో ప్రభాకర్‌రెడ్డికి సన్మానం

ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ : జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని రాష్ట్రపతి ద్రౌపది ముర్మ చేతుల మీదుగా జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్న ఖమ్మం జిల్లా అకాడమిక్ మానిటరింగ్ ఆఫీసర్‌గా విధులు నిర్వహిస్తున్న పెసర ప్రభాకర్‌రెడ్డి ని వాసవీ క్లబ్ శివాలయం స్ట్రీట్ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా సన్మానించారు. రఘునాథపాలెం మండల పరిధిలోని వి. వెంకటాయపాలెం ఉన్నత పాఠశాలలో భౌతికశాస్త్ర ఉపాధ్యాయులు జి. నాగయ్య, జీవ శాస్త్ర ఉపాధ్యాయురాలు ఎండి ఖాతూన్ లను శాలువలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో వాసవీ క్లబ్ శివాలయం స్ట్రీట్ అధ్యక్షులు మారేమళ్ల రామకృష్ణ, జోన్ ఛైర్మన్ వేమిశెట్టి మోహన్ దాస్, రీజియన్ ఛైర్మన్ దాసా శ్రీనివాస్, రీజియన్ సెక్రటరీ బూర్లె పుల్లారావు, ఉపాధ్యాయులు బి. వీరబాబు, సిహెచ్ వెంకటేశ్వర్లు, పెద్దదాసు, మాధురి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




# సర్పంచుల సంఘం అధ్యక్షుడిగా శీలం

ప్రజాపక్షం/వైరాః వైరా మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడిగా నారపునేనిపల్లి గ్రామ సర్పంచ్ సీనియర్ కాంగ్రెస్ నాయకుడు శీలం చంద్రశేఖర్‌రెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సర్పంచ్ సంఘం అధ్యక్షుడిగా ఎన్నికైన చంద్రశేఖర్‌రెడ్డి సర్పంచ్‌లతో కలిసి వైరా శాసనసభ్యులు మాలోతు రాందాస్‌నాయక్‌ను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాందాస్‌నాయక్ సర్పంచ్‌లు శాలువా కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా శీలం చంద్రశేఖర్‌రెడ్డిని ఎమ్మెల్యే మాలోతు రాందాస్‌నాయక్ శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. సర్పంచ్‌ల సంఘం కార్యవర్గ అధ్యక్షులు శీలం చంద్రశేఖర్‌రెడ్డి, ఉపాధ్యక్షులు జెర్రిపోతుల వినోద్‌కుమార్, ఉపాధ్యక్షులు జవ్వాజి అశ్విని, కార్యదర్శి బానోతు బాలాజిలను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు శీలం వెంకటనర్సిరెడ్డి, సర్పంచ్‌లు మేడూరి రామారావు, మన్నెం హనుమంతరావు, తడికమళ్ళ నాగార్జున, నూతి వెంకటేశ్వరరావు, లక్కిరెడ్డి ప్రభాకర్, జవ్వాజి నాగరాజు, ఉప సర్పంచ్ షేక్ ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు.



# వెరా ఏసిపి సారంగపాణిని ప్రవీణ్

ప్రజాపక్షం/వైరాః వైరా ఏసిపి ఎస్.సారంగపాణి శనివారం ఆర్యవైశ్య కార్పొరేషన్ జిల్లా ఇంచార్జి గ్రంధి ప్రవీణ్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఏసిపి సారంగపాణికి మెమొంటోను అందజేశారు. ఈ కార్యక్రమంలో మిట్టపల్లి రాఘవరావు, అనుములు భాస్కర్‌రావు, తాడికొండ రాము, మిట్టపల్లి శ్రీనివాసరావు, మైలవరపు శ్రీనివాసరావు, రాయల్ నాగేశ్వరరావు, బండారి కృష్ణారావు, మొరిశెట్టి జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.



# నెమలి జాతర సందర్భంగా ప్రత్యేక బస్సులు

ప్రజాపక్షం/వైరాః ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం గంపలగూడెం మండలం నెమలి శ్రీవేణుగోపాల స్వామి కళ్యాణం(జాతర) సందర్భంగా మార్చి2వ తేదీన వైరా బస్టాండ్ నుండి వేణు గోపాల స్వామి వారి కళ్యాణానికి ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేసినట్టు ఆర్‌టిసి మధిర డిపో మేనేజర్ ఆర్.రామయ్య ఓ ప్రకటనలో తెలిపారు. ఈ ప్రత్యేక బస్సులు 2వ తేదీన సోమవారం తెల్లవారుజామున ఉదయం 5గంటల నుండి వైరా బస్టాండ్ నుంచి ప్రతి 30నిముషాలకు ఒక బస్సు అందుబాటులో ఉంటుందని అదేవిధంగా ఆ రోజు రాత్రి స్వామి వారి కళ్యానం అయిపోయేంత వరకు కూడా నెమలి నుంచి వైరాకు ప్రత్యేక బస్సులు అందుబాటులో ఉంటాయని వారు తెలిపారు. తెలంగాణ ఆధార్‌కార్డు కలిగిన మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, అందుబాటులో ఉందని ఆయన తెలిపారు. ఈ సదవకాశాన్ని వైరా, పరిసర ప్రాంతాల భక్తులు, ప్రయాణీకులు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. వైరా నుండి నెమలి చార్జీలు పెద్దలకు రూ.60లు, పిల్లలకు రూ.30లు అని తెలిపారు.





## శరవేగంగా మధిర మున్సిపాలిటీ అభివృద్ధి



ప్రజాపక్షం/మధిర : డిప్యూటీ సిఎం మల్లు భట్టివిక్రమార్క సహకారంతో మధిర మున్సిపాలిటీని శరవేగంగా అభివృద్ధి చెందుతుందని మున్సిపల్ చైర్‌పర్సన్ సామినేని సుజాత అన్నారు. శనివారం మున్సిపాలిటీ పరిధిలోని సెంట్రల్ లైటింగ్‌తో పాటు వీధుల్లో వీధి దీపాలు మరమ్మత్తులకు మున్సిపల్ యంత్రాంగం శ్రీకారం చుట్టింది. పట్టణంలోని ప్రధాన రహదారిపై ఉన్న సెంట్రల్ లైటింగ్ మరమ్మత్తు పనులకు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన క్రేన్ సహాయంతో సిబ్బంది నిర్వహిస్తున్న పనులను చైర్‌పర్సన్ పర్యవేక్షించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ మధిర మున్సిపాల్టీలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేయటం జరుగుతుందని తెలిపారు. మధిర మున్సిపాలిటీ ప్రజలకు పారిశుద్ధ్యం, తాగు నీరు, డ్రైనేజిలాంటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవటం జరుగుతుందని, మధిర మున్సిపాలిటీ అభివృద్ధికి ప్రజలు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎలక్ట్రికల్ సూపర్వైజర్ శ్రీనివాస్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## మూగజీవులు సేవే పరమాత్ముడి సేవ



ప్రజాపక్షం/ మధిర : మధిర మున్సిపాలిటీ పరిధిలోని ఇల్లెందులపాడు 4వ వార్డులో జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ గోపాల మిత్ర వారి ఆధ్వర్యంలో శనివారం పశువులకు ఉచిత పశు వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరాన్ని మున్సిపల్ చైర్‌పర్సన్ సామినేని సుజాత ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలోజరుగుతున్న పశు వైద్య శిబిరాలను పాడిపోషకులు సద్వినియోగం చేసుకోవాలని, నోరులేని జీవుల పట్ల సేవాభావం పెంపొందించుకుని పశుగణాభివృద్ధికి తోడ్పడాలని, మూగజీవుల సేవే పరమాత్ముడి సేవ అని అన్నారు. ముందుగా శిబిరంలో మండల పశువైద్య అధికారి డాక్టర్ ఉమాకుమారి పశువైద్య పరీక్షలు చేశారు. శిబిరంలో ఎదుకురాని, తిరిగి పోర్లే, పశువులు ఎదలో ఉన్న పశువులకు కృత్రిమ గర్భత్పత్తి ఎద ఇంజక్షన్ చేశారు. దూడలకు నట్టల నివారణ మందులు తాగించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ జావీద్, పశువైద్య సిబ్బంది లక్ష్మణ్‌రావు, కిరణ్, కొండలరావు, గోపాల మిత్రులు సురేష్, వలరాజు, బోసు, మురళీ, వెంకటకృష్ణ, పెద్దలు, పాడి రైతులు పాల్గొన్నారు.

## బత్తినేని చారిటబుల్ ట్రస్ట్ సౌజన్యంతో 66వ బిపి, షుగర్ క్యాంపు



ప్రజాపక్షం/బోనకల్: మండలంలోని రాయన్నపేట గ్రామానికి చెందిన సిపిఐ సీనియర్ నాయకులు అమరజీవి తూము ప్రకాశ రావు జ్ఞాపకార్థం బత్తినేని చారిటబుల్ ట్రస్ట్ సౌజన్యంతో ప్రతి నెల మొదటి ఆదివారం బిపి, షుగర్ క్యాంపును నిర్వహించబడుతుందని, నేడు 66వ ప్రత్యేక బిపి, షుగర్ క్యాంపు మండల కేంద్రంలోని రైతువేదిక ప్రాంగణంలో నిర్వహించనున్నట్లు క్యాంపు నిర్వాహణ కమిటీ ఓ ప్రకటనలో తెలిపారు. ఈ క్యాంపులో ప్రముఖ షుగర్ వైద్యనిపుణులు టి పవన్‌కుమార్, గుండె వైద్యనిపుణులు కిరణ్‌కుమార్ గుదిగొండ, వైద్యురాలు ఎస్ లావణ్యలు వైద్యసేవలు అందిస్తారని తెలిపారు. ఈ క్యాంపులో డయాబెటిక్, కిడ్నీ, సిరమ్ క్రియాటిన్, బీపీ, ఇతర సాధరణ పరీక్షలు నిర్వహించి, రూ.100 కే నెలకు సరిపడ మందులు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. ఈ క్యాంపు ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు వైద్యసేవలు అందిస్తుందని, మండల ప్రజలు ఈ సదవకాశాన్ని సద్వినియోగించుకోగలరని కోరారు.

## ఘనంగా భారత విజ్ఞాన దినోత్సవం



ప్రజాపక్షం/ఖమ్మంరూరల్ : ఖమ్మంరూరల్ మండలం, ఏదులాపురంమున్సిపాలిటీలలోని ప్రభుత్వ,ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలలో భారత విజ్ఞాన దినోత్సవంను శనివారం ఘనంగా నిర్వహించారు. ఏదులాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమానికి కూసుమంచి రేంజ్ ఆఫీసర్ శ్రీనివాసరావు, డిఆర్‌ఓ రామారావు, బీట్ ఆఫీసర్ డానియల్ హాజరయ్యి, విద్యార్థుల విజ్ఞానాన్ని తిలకించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సివి రామన్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఇందులో భాగంగా విద్యార్థులు చేసిన ప్రాజెక్ట్ వర్క్‌లు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమాలలో స్కూల్ ప్రధానోపాద్యాయురాలు భాస్కర్‌రావు, ఎస్‌ఎంసి మాజీ చైర్మన్ నారపాటి రవి, రైజింగ్ కిడ్స్ కరెస్పాండెంట్ ప్రదీప్, 29వ వార్డు కౌన్సిలర్ ఉమావెంకటేశ్వర్లు, కాంగ్రెస్ నాయకులు వెంపటి రవి, పొన్నెకంటి నరసింహారావు, కొక్కు రాజు, సుంకర రమేష్, శివలింగం, గుజ్జుర్లపూడి మోహన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రకృతి వ్యవసాయంపై అవగాహన



ప్రజాపక్షం/ఖమ్మంరూరల్ : ఏదులాపురం మున్సిపాలిటీలోని ముత్తగూడెంలో వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో ఆన్ నేచురల్ ఫార్మింగ్ పథకంలో భాగంగా ప్రకృతి వ్యవసాయంపై రైతులకు అవగాహన సదస్సును శనివారం నిర్వహించారు. అనంతరం భూసార పరిరక్షణలో భాగంగా రైతులకు సోయిల్ హెల్త్‌కార్డ్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో కూసుమంచి డివిజన్ ఏడీఏ సతీష్, శాస్త్రవేత్త చైతన్య, ఏఓ ఉమా నగేష్, ఏఈఓలు పాల్గొన్నారు.

# ఎన్నికల వరకే రాజకీయాలు

**-అందరం కలిసి పనిచేద్దాం**
**-వైరాని మోడల్ మున్సిపాలిటీగా తీర్చిదిద్దే బాధ్యత నాది**
**-ఎమ్మెల్యే రాందాస్‌నాయక్**











ప్రజాపక్షం/వైరా: వైరా మున్సిపాలిటీ సాధారణ సమావేశానికి నూతనంగా ఎన్నికైన మున్సిపాల్ చైర్‌పర్సన్ కాపా చంద్రకళ అధ్యక్షతన నిర్వహించిన సభలో వైరా ఎమ్మెల్యే రాదాస్‌నాయక్ ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ముందుగా కౌన్సిల్ సమావేశానికి వైరా మున్సిపాలిటీ పరిధిలోని 20వ వార్డులకు చెందిన కౌన్సిలర్ సభ్యులు హాజరయ్యారు. కౌన్సిల్ సమావేశంలో 13 అంశాలతో కూడిన వివిధ రకాల పనులకు కౌన్సిల్ సభ్యుల ఆమోదం కోసం సభలో ప్రస్తావించారు. అనంతరం ఎమ్మెల్యే రాందాస్‌నాయక్ మాట్లాడుతూ ఎన్నికల వరకే రాజకీయాలని ఎన్నికలు ముగిసిన తర్వాత అందరం ఒక కుటుంబ సభ్యుల్లా కలిసిమెలిసి పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. 20 వార్డుల్లో గెలుపొందిన అభ్యర్థులు తనకు సమానమని అందరికి ఒకేలా సమన్యాయం చేస్తానని తారతమ్య బేదం లేకుండా తన బాధ్యత నిర్వర్తిస్తానని ఆయన హామీ ఇచ్చారు. నూతనంగా ఎన్నికైన కౌన్సిలర్లు తమ వార్డు అభివృద్ధి కోసం ఇచ్చిన వాగ్దానాలు నెరవేర్చే బాధ్యత నాది అని ఆయన అన్నారు. వైరా మున్సిపాలిటీ అభివృద్ధి కోసం ఇప్పటికే సుమారు రూ.15కోట్ల నిధులు మంజూరు చేయించానని అందుకు సంబంధించిన పనులు వచ్చే నెల నుండి ప్రారంభం కాబోతున్నాయని, వైరా మున్సిపాలిటీ అభివృద్ధి కోసం ఇంకా ఎన్ని నిధులైన తేవడానికి సిద్ధంగా ఉన్నానని, అభివృద్ధి చేసే విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదని ఆయన అన్నారు. మున్సిపాలిటీలో పనిచేసే సిబ్బందికి వేతనాలు సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాలని నూతన పాలకవర్గాన్ని అధికారులను ఆదేశించారు. కౌన్సిల్ సమావేశంలో నూతనంగా ఎన్నికైన కౌన్సిలర్లు తమ తమ వార్డుల్లో ఉన్న ప్రధాన సమస్యలు డ్రైనేజీ వ్యవస్థ వీధి దీపాలు, సిసి రోడ్ల నిర్మాణం కోసం నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యేను కోరడంతో స్పందించిన ఎమ్మెల్యే త్వరలోనే పట్టణ అభివృద్ధి కార్యక్రమంలో భాగంగా మరిన్ని నిధులు తీసుకొచ్చి మీ వార్డులను సుందరంగా తీర్చిదిద్దే బాధ్యత నాది అని వైరా మున్సిపాలిటీ మోడల్ మున్సిపాలిటీగా తీర్చిదిద్దే బాధ్యత తీసుకుంటానని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపాల్ చైర్మన్ డాక్టర్ కాపా చంద్రకళ, మున్సిపాల్ వైస్ చైర్మన్ కట్ల సంతోష్, మున్సిపాల్ కమీషనర్ గురులింగం, వార్డు కౌన్సిలర్లు మున్సిపాల్ కార్యాలయం సిబ్బంది వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# విద్యార్థులు శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకోవాలి

**- సెయింట్ ఫ్రాన్సిస్‌లో ఘనంగా సైన్స్‌డే వేడుకలు**





ప్రజాపక్షం/ మధిర : అంద విశ్వాసాలను తొలగించి సత్యాన్ని తెలుసుకోవడానికి శాస్త్రీయ దృక్పథం ఎంతో అవసరమని సెయింట్ ఫ్రాన్సిస్ హైస్కూల్ ప్రిన్సిపాల్ ఆన్‌బేబి, కరస్పాండెంట్ సిస్టర్ మేరి థామస్ అన్నారు. జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా సెయింట్ ఫ్రాన్సిస్ హైస్కూల్ నందు శనివారం సైన్స్‌డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మనలో ప్రతిఒక్కరూ ప్రశ్నించటం, పరిశీలించటం, కొత్త విషయాలను తెలుసుకోవడం అలవాటు చేసుకోవాలని, శాస్త్రం మనకు ఆలోచించే శక్తినిస్తుందని, విద్యార్థులు సైన్స్ పట్ల మక్కువ పెంచుకుని రాణించాలని సూచించారు. ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 28న సైన్స్ దినోత్సవంగా జరుపుకుంటామని, ఈ రోజు భారతరత్న శాస్త్రవేత్త సివి రామన్ రామన్ ఎఫెక్ట్ ఆవిష్కరణ గౌరవార్థం ఈ సైన్స్ డేని జరుపుకుంటున్నామని తెలిపారు. సైన్స్ దినోత్సవం సందర్భంగా మనం శాస్త్రాన్ని ప్రేమిద్దాం, పరిశోధనకు ప్రాధ్యానతమిద్దాం, భవిష్యత్‌లో గొప్ప శాస్త్రవేత్తలుగా ఎదగాలని కోరుకుంటామని తెలిపారు. అనంతరం విద్యార్థినీ, విద్యార్థులు ప్రదర్శించిన పలు రకాలైన సైన్స్ ప్రాజెక్టులు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయునీ, ఉపాధ్యాయులు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో రికార్డు స్థాయిలో విద్యుత్ డిమాండ్

**-6057 మెగావాట్ల విద్యుత్ వినియోగం**



ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ : ఎన్‌పిడిసిఎల్ చరిత్రలోనే రాష్ట్రంలో శనివారం అత్యధిక గరిష్ట విద్యుత్ డిమాండ్ (వినియోగం) 6057 మెగావాట్లు నమోదైందని సిఎండి కర్నాటి వరుణ్‌రెడ్డి తెలిపారు. గతేడాది మార్చి 11న 5816 మెగావాట్లు గరిష్ట డిమాండ్ నమోదు కాగా ఈ ఏడాది ఫిబ్రవరి నెలలో గరిష్ట విద్యుత్ డిమాండ్ 6057 మెగావాట్లు నమోదు కావడం గమనార్హమన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క, ఇంధన శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి నవీన్ మిట్టల్ స్వీయ పర్యవేక్షణ మార్గదర్శకత్వంలో అంతరాయం లేకుండా నిరంతర విద్యుత్ సరఫరాను అందించడానికి ముందస్తు ప్రణాళికలతో సత్వర చర్యలు చేపట్టినట్లు సిఎండి తెలిపారు. మౌలిక వసతుల కల్పనపై ప్రత్యేకంగా దృష్టిసారించినట్లు తెలిపారు. 35 కొత్త 33/11 కెవి సబ్ స్టేషన్లు చార్జ్ చేశామని, 366 అదనపు పవర్ ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేశామని, 7,600 ట్రాన్స్‌ఫార్మర్ల సామర్థ్యం పెంచినట్లు, ఓవర్ లోడ్ ఉన్న 33 కెవిని ఎనిమిది ఫీడర్లుగా విభజన చేశామన్నారు. 1200 కిలో మీటర్ల మేర 33కెవి ప్రత్యామ్నాయ (అల్టానెట్) లైన్లను ఏర్పాటు చేశామన్నారు. లోవోల్టేజీని తగ్గించడానికి వేసవి కాలా న్ని దృష్టిలో ఉంచుకుని ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక చేపట్టడం జరిగిందన్నారు. ట్రాన్స్‌ఫార్మర్ల నిర్వహణ, లైన్ల పర్యవేక్షణ, లూజ్ లైన్ కనెక్షన్లు సరిదిద్దడం, అవసరమైన మెటీరియల్‌ను సిద్ధంగా ఉంచినట్లు తెలిపారు. ప్రతి డివిజన్‌లో అత్యవసర స్పందన బృందాలను సిద్ధంగా ఉంచి ఫిర్యాదుల పరిష్కారానికి ప్రత్యేక మానిటరింగ్ వ్యవస్థను అమలు చేస్తున్నామన్నారు. మార్చి, ఏప్రిల్, మే నెలల్లో విద్యుత్ డిమాండ్ మరింతగా పెరిగే అవకాశం ఉన్నప్పటికీ సరఫరాలో ఎలాంటి అంతరాయం లేకుం డా విద్యుత్‌ను అందించేందుకు సిద్దంగా ఉన్నట్లు సిఎండి తెలిపారు.

# భక్తుల కొంగు బంగారం.. సంతాన వేణుగోపాలస్వామి..!

**-1400 సంవత్సరాల చరిత్ర కలిగిన దేవాలయం**
**-ఈనెల 2వ తేదీన అభిజిత్ పుష్కరాంశంలో తిరుకళ్యాణం**



ప్రజాపక్షం/బూర్గంపాడు: బూర్గంపాడు మండలంలోని ఇరవెండి గ్రామంలో వెలసిన శ్రీశ్రీశ్రీ సంతాన వేణుగోపాలస్వామి వారి దేవాలయంలో హోలీ పర్వదినం సందర్భంగా తిరుకళ్యాణ మహోత్సవం భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా జరగనుంది. పవిత్ర గౌతమీ నదీ తీరాన ఉన్న భద్రాద్రి క్షేత్రానికి సమీపంలో గుట్టపై వెలసిన ఈ ప్రాచీన ఆలయం పండుగ శోభతో ముస్తాబైంది. సుమారు 1400 సంవత్సరాల చరిత్ర కలిగిన ఈ దేవాలయం చోళుల కాలం నాటిదని స్థానిక చరిత్ర చెబుతోంది. గ్రామానికి కిలోమీటర్ దూరంలోని గుట్టపై ఉన్న వేణుగోపాలస్వామి ఆలయాన్ని నాడు చోళ రాజులు భక్తి శ్రద్ధలతో పూజా కార్యక్రమాలు, కళ్యాణాలు నిర్వహించే వారు. పూజాల్లో భాగంగా స్వామివారికి విరిసిన వెండి పుష్పాలతో పూజలు చేయడంతో ఈ గ్రామం విరీవెండిగా ఏర్పడింది. కాలాక్రమేనా ఇరవెండిగా పేరు సంతరించుకొంది. అప్పట్లో దేవాలయాల ఆలయ ఆలానా పాలనా రాజుల ఏలుబడిలో ఉండటం వల్ల పూజా కార్యక్రమాలు బాగా జరిగేవి, ఆనాటి నుండి ప్రతి హోలీ పర్వదినాన్ని ఆలయంలో స్వామి వారికి తిరుకళ్యాణ మహోత్సవాన్ని నిర్వహిస్తున్నారు. రుక్మిణి, సత్యభామ సమేతుడైన సంతాన వేణుగోపాల స్వామి విరాట్ స్వరూపంలో అష్టభుజభక్తితో భక్తులకు దర్శనమిస్తారు. ప్రతి ఏడాది హోలీ రోజున స్వామి వారి తిరుకళ్యాణాన్ని నిర్వహించడం ఆనవాయితీగా కొనసాగుతోంది. మొదట 03వ తేదీన నిర్వహించాల్సిన కళ్యాణం, చంద్రగ్రహణం కారణంగా ఈనెల 2వ తేదీన సోమవారం అభిజిత్ పుష్కరాంశంలో మధ్యాహ్నం 12గంటల 06 నిముషాలకు నిర్వహించనున్నట్లు ఆలయ అర్చకులు నిర్ణయించారు.



### కళ్యాణానికి ఏర్పాట్లు పూర్తి...



భక్తుల కొంగు బంగారమైన సంతాన వేణుగోపాల స్వామి కళ్యాణానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు దేవస్థానం కమిటీ సభ్యులు, మాజీ ఎంపీటీసీ వల్లూరిపల్లి వంశీకృష్ణ అన్నారు. ఈనెల 2వ తేదీన సోమవారం ఉదయం 4గంటలకు మేలకొలుపుతో వేడుకలు ప్రారంభమవుతాయి. ఉదయం 5గంటలకు అభిషేకం, 6గంటలకు ఆర్జిత సేవలు, బాలభోగం, 7గంటలకు యాగశాలలో విష్వక్సేన పూజ, పుణ్యాహవచనం, 9గంటల నుండి 10గంటల వరకు డోలారోహణం, 10గంటల నుండి 10:30వరకు ధ్వజారోహణం, గరుడముద్దలు, 10:30నుండి 11 వరకు ఎదుర్కోలు ఉత్సవం, 11గంటల నుండి మధ్యాహ్నం 1గంట వరకు శ్రీవారి తిరుకళ్యాణ మహోత్సవం, మధ్యాహ్నం 12:30 గంటల నుండి అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. సంతానం కోరుకునే భక్తులు ధ్వజారోహణ సమయంలో గరుడ ముద్దలు స్వీకరించవచ్చని సూచించారు.

# గిరిజన భూములపై న్యాయపోరాటానికి సిద్ధం



ప్రజాపక్షం/అశ్వాపురం: ఆనందాపురం గ్రామంలో మా భూములను అక్రమంగా పట్టాలు చేయించుకొని అనుభవిస్తూ అడినందుకు మళ్లీ మాపైనే అధికార పార్టీ అనే అండతో మా జీవితాలు బుగ్గి చేస్తూ తిరిగి మళ్లీ మా పైనే కేసులు పెడుతూ మమ్ములను మానసికంగా ఇబ్బందులు పెడుతున్నారని ఆనందపురం సర్పంచ్ ముర్గం సమ్మయ్య అన్నారు. ఈసందర్భంగా ఆయన ఆవేదనను సామాజిక మాధ్యమాల్లో తెలియజేస్తూ మా గ్రామంలోని ఊసా అనిల్ కుమార్ అనే అధికార పార్టీ పెద్ద మనిషి వారి అనునాయుల అండతో గత 40 సంవత్సరాలుగా గ్రామంలో వారు. మరియు వారి మద్దతు దారులు ప్రజా ప్రతినిధులుగా, పెద్ద మనుషులుగా చలామణి అవుతూ మా గిరిజన కుటుంబాలకు చెందిన 4 ఎకరాల భూమిని, మా కుల పెద్ద మనుషులను బెదిరించి మమ్ములను ఆ భూముల మీదకు రాకుండా వారు అనుభవిస్తూ అక్రమ పట్టాలు పొందినారు. ఇదేమని అడినందుకు మాపై కేసులు బనాయిస్తున్నారు. ఆధిపత్య వర్గం చేతిలో అన్యాక్రాంతం అయిన మా భూమిని మాకు ఇప్పించాలని రెవిన్యూ కార్యాలయంలో దరఖాస్తు చేస్తే ఇంత వరకు దానిని పట్టించుకున్న పాపాన పోలేదు.. ఒక గిరిజనుడు మాకు వ్యతిరేకంగా పోటీ చేసి సర్పంచ్ అయ్యాడు అనే అక్కసు వెళ్లగక్కుతున్నారు. మా గిరిజనులు ప్రజాప్రతినిధులుగా ఉండకూడదా ఇన్నాళ్లు మమ్ముల్ని బెదిరించి, భయపెట్టి మీ చెప్పు చేతల్లో ఉంచుకున్నారు. ఇక సాగవు మీ దోపిడీ అంతా ఒక్కొక్కటి బయటకు తీస్తాం. గ్రామ పంచాయితీ బిల్డింగు కూడా మీదే అంటే మీ దోపిడీ ఏ రకంగా ఉందో అర్థం అవుతుంది. మా భూముల వ్యవహారంపై తక్షణమే రెవిన్యూ అధికారులు స్పందించాలని డిమాండ్ చేశారు. త్వరలోనే ఐటిడిఏ పివోని, జిల్లా కలెక్టర్‌ని కలుస్తామని అవసరమైతే న్యాయ పోరాటానికి కూడా సిద్ధం కానీ మా భూములను వదిలిపెట్టే ప్రసక్తే లేదన్నారు.

# ఆదివారం అడవి పంది మాంసం విక్రయాలు..!

**-కూసుమంచిలో వన్యప్రాణుల సంరక్షణపై ఆందోళన**



ప్రజాపక్షం/కూసుమంచి: వన్యప్రాణుల సంరక్షణకు ప్రభుత్వం ప్రత్యేక చట్టాలు, అభయారణ్యాలు, పర్యవేక్షణ వ్యవస్థలను ఏర్పాటు చేసి కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్న నేపథ్యంలో కూసుమంచి మండలంలో అడవి పందుల వేట, మాంసం విక్రయాలు జరుగుతున్నాయన్న ఆరోపణలు కలకలం రేపుతున్నాయి. అడవి పంది వన్యప్రాణుల జాబితాలో భాగంగా, వాటి సంరక్షణ అటవీ శాఖ బాధ్యత. అయినప్పటికీ మండలంలోని పలు గ్రామాలో ఆదివారం రోజున అడవి పంది మాంసం విక్రయాలు విస్తృతంగా జరుగుతున్నాయని స్థానికులు చెబుతున్నారు.

### ముందస్తు బుక్సింగ్స్....ఆదివారం విక్రయాలు

ప్రతి ఆదివారం అడవి పంది మాంసం అందుబాటులో ఉంటుందని ముందుగానే డబ్బులు వసూలు చేసి, నిర్దిష్ట ప్రదేశాల్లో విక్రయాలు నిర్వహిస్తున్నట్లు సమాచారం. కిలో ధర రూ 400కు పైగానే ఉండేలా అమ్మకాలు సాగుతున్నాయని తెలుస్తోంది. కొన్ని ప్రాంతాలకు సమీప జిల్లాల నుండి టాటా ఏసీలు, చిన్న లారీల్లో పందులను తరలించి ఇక్కడ వధిస్తున్నారన్న ప్రచారం కూడా వినిపిస్తోంది. అయితే ఈ అంశంపై అధికారికంగా ఎలాంటి ధృవీకరణ లేకపోవడం గమనార్హం.

### పెంపుడు పంది పేరుతో మాయమాటలు...?

ఒకే ప్రదేశంలో పెంపుడు పంది మాంసం, అడవి పంది మాంసం కలిపి విక్రయిస్తూ వినియోగదారులను గందర గోళానికి గురి చేస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. అధికారులు తనిఖీకి వస్తే ఇంది అడవి పంది కాదు, పెంపుడు పంది అంటూ తప్పించుకుంటున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి.

### అటవీ శాఖ నిర్లక్ష్యమా.....

కూసుమంచి అటవీ డివిజన్ పరిధిలో ఈ తరహా కార్యకలాపాలు చాలా కాలంగా కొనసాగుతున్నాయన్న వాదనలు ఉన్నప్పటికీ, అటవీ శాఖ అధికారులు స్పందించకపోవడం ప్రజల్లో అసంతృప్తికి దారితీస్తోంది. వన్యప్రాణాల సంరక్షణపై కఠిన చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత ఉన్న శాఖ ఇలాంటివ్యవహారాలపై దృష్టిసారించాలనేడిమాండ్లువినిపిస్తున్నాయి.

### వన్యప్రాణులు అంతరించిపోతున్న పరిస్థితి....

అడవి పందుల వేట, అక్రమ రవాణా నియంత్రించకపోతే భవిష్యత్తులో ఈ జాతి సంఖ్య గణనీయంగా తగ్గే ప్రమాదం ఉందని వన్యప్రాణి ప్రేమికులు హెచ్చరిస్తున్నారు. ఇప్పటికే కొన్ని ప్రాంతాల్లో అడవి జంతువులను జూపార్కుల్లో మాత్రమే చూడాల్సిన పరిస్థితి ఏర్పడిందని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు అక్రమ వేట, మాంసం విక్రయాలపై దర్యాప్తు చేసి కఠిన చర్యలు తీసుకోవాలనే డిమాండ్ ప్రజల్లో వ్యక్తమవుతోంది. వన్యప్రాణుల సంరక్షణలో నిర్లక్ష్యం ప్రదర్శిస్తే భవిష్యత్ తరాలకు ప్రకృతి సంపద దూరమవుతుందనే హెచ్చరికలు వినిపిస్తున్నాయి.

## ములకలపల్లిలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన



ప్రజాపక్షం/ములకలపల్లి: ములకలపల్లి మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు అశ్వారావుపేట ఎంఎల్‌ఏ జారే ఆదినారాయణ శనివారం శంకుస్థాపనలు నిర్వహించారు. అనంతరం జగన్నాధపురం రైతు వేదికలో మండలానికి మంజూరైన కళ్యాణ లక్ష్మీ పథకం చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈసందర్భంగా ఎంఎల్‌ఏ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు పేదల జీవితాల్లో మార్పు తీసుకువస్తున్నాయని అన్నారు. ముఖ్యంగా కళ్యాణ లక్ష్మీ పథకం ద్వారా ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు వివాహ సమయంలో భరోసా కలుగుతోందని పేర్కొన్నారు. అదే విధంగా పేదలకు మెరుగైన వైద్యం అందించేందుకు తనవంతు సహకారం ఎప్పుడూ అందిస్తానని హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో తహసీల్దార్ బండి భాగ్యలక్ష్మీ, ఎంపీడీవో నాగేశ్వరరావు, సర్పంచులు కుంజా వినోద్, సోడే చైతన్య, కల్లూరి కిషోర్, మడకం విజయ, మాజీ జెడ్‌పిటిసి బత్తుల అంజి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తాండ్ర ప్రభాకరరావు, వేముల మురళి, పిడియాల బుజ్జి పాల్గొన్నారు.

## ఔట్‌సోర్సింగ్ సిబ్బందిని పర్మనెంట్ చేయాలి





ప్రజాపక్షం/చంద్రుగొండ: ఎస్‌బిఐ బ్యాంక్‌లో అవుటోర్సింగ్ పద్ధతిలో పని చేస్తున్న సిబ్బందిని పర్మినెంట్ చేయాలని చంద్రుగొండ ఎస్‌బిఐ అవుట్ సోర్స్ సిబ్బంది శనివారం హైదరాబాద్ సదస్సుకు తరలి వెళ్లారు. ఈసందర్భంగా పలువురు జిల్లా నాయకులు మాట్లాడుతూ ఏజెన్సీలను రద్దు చేసి ఎస్‌ఐబి బ్యాంక్ నేరుగా వేతనాలు చెల్లించాలన్నారు. నెలకు 26వేల రూపాయల వేతనం ఇవ్వాలన్నారు. 8 గంటల పని దినాలు అమలు చేయాలన్నారు. ఎస్‌బిఐ బ్యాంక్ చెల్లిస్తున్న వేతనాలు మొత్తం ఎంప్లాయిస్‌కి ఇవ్వాలన్నారు. కార్మిక చట్టాలను అమలు చేయాలన్నారు. రాబోయే రోజుల్లో పార్లమెంటు సభ్యులకు వినతి పత్రాలు ఇవ్వాలని, ఆర్‌బిఓ స్థాయిలో సమావేశాలు తదితర సమస్యలపై ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. తరలి వెళ్ళిన వారిలో జిల్లా ఎస్‌బిఐ అవుట్సోర్సింగ్ నాయకులు క్రాంతి కుమార్, రామారావు, బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు.

## వాటర్ ట్యాంక్‌ను పరిశీలించిన సర్పంచ్



ప్రజాపక్షం/కారేపల్లి: వేసవి కాలం సమీపిస్తున్న నేపథ్యంలో గ్రామ ప్రజలకు త్రాగునీటి కొరత రాకుండా ఉండేందుకు మొట్లగూడెం గ్రామ పంచాయితీ సర్పంచ్ పొడుగు పెంటయ్య మిషన్ భగీరథ వాటర్ ట్యాంక్‌ను పరిశీలించారు. గ్రామ పరిధిలోని చింతలపాడు మిషన్ భగీరథ ట్యాంక్ వద్ద నీటి నిల్వలు, మోటార్ల పనితీరు, పైప్ లైన్ వ్యవస్థలను సర్పంచ్ స్వయంగా పరిశీలించి అధికారులకు అవసరమైన సూచనలు చేశారు. వేసవిలో నీటి అవసరం పెరిగే అవకాశం ఉన్నందున ముందస్తు చర్యలు తీసుకుని నిరంతర నీటి సరఫరా జరిగేలా చూడాలని ఆదేశించారు. ఈసందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామ ప్రజలు నీటిని పొదుపుగా వినియోగించాలని, ఎక్కడైనా లీకేజీలు లేదా వృథా జరిగితే వెంటనే గ్రామ పంచాయితీకి తెలియజేయాలని సూచించారు. ప్రతి ఇంటికి తగినంత త్రాగునీరు అందేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. గ్రామ ప్రజలు కూడా నీటి సంరక్షణలో భాగస్వాములు కావాలని ఆయన కోరారు.

## సైనిక్ స్కూల్ ఫలితాల్లో ఆజాద్ ప్రభంజనం



ప్రజాపక్షం/కూసుమంచి: ఆల్ ఇండియా సైనిక్ స్కూల్ ఫలితాల్లో కూసుమంచి కేంద్రంలో నిర్వహించబడుతున్న ఆజాద్ కోచింగ్ సెంటర్ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబర్చినట్లు కోచింగ్ సెంటర్ మేనేజింగ్ డైరెక్టర్ అండ్ అకడమిక్ డీన్ అజహరుద్దీన్ మహ్మద్ తెలిపారు. శుక్రవారం రాత్రి విడుదలైన ఫలితాలలో తమ కోచింగ్ సెంటర్ నందు కోచింగ్ పొందిన 50 మంది విద్యార్థులలో 45 మంది అర్హత సాధించారని తెలిపారు. గత సంవత్సరం రాష్ట్ర స్థాయిలో మూడవ ర్యాంక్ సాధించి ప్రభంజనం సృష్టించిన ఆజాద్ విద్యార్థులు ఆ ఆనందం మరువకముందే మళ్లీ తామేంటో నిరూపించి అత్యధికమంది క్వాలిఫై కావడం ఎంతో సంతోషంగా ఉందని ఆయన తెలిపారు.ఈ గెలుపునకు కారణమైన విద్యార్థులకు, శ్రమించిన ఉపాధ్యాయ బృందానికి, సహకరించిన తల్లిదండ్రులకు ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలియజేశారు. అనంతరం పాఠశాల ఉపాధ్యాయులకు సన్మానం చేసి, బాణాసంచా కాల్చారు. ఈకార్యక్రమంలో డైరెక్టర్లు ఆజాద్, సబిహా, సయ్యద్ మియా, తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మినరల్ వాటర్ ప్లాంట్‌కు మరమ్మతులు

### కౌన్సిలర్ చొరవతో సమస్యకు పరిష్కారం

ప్రజాపక్షం/సత్తుపల్లి: మున్సిపాలిటీ పరిధిలోని వెంగళరావు నగర్, 11వ వార్డులో ఉన్న మినరల్ వాటర్ ప్లాంట్ సర్వీస్ వైర్ కాలిపోవడంతో గత 15 రోజులుగా ప్లాంట్ పనిచేయకుండా నిలిచిపోయింది. దీని వల్ల స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటూ మంచినీళ్ల కోసం అవస్థలు పడుతున్నారు. విషయాన్ని గమనించిన కౌన్సిలర్ మీర్జాబాషా శనివారం మున్సిపల్ కమిషనర్ ,చైర్మన్ సహకారం, సింగరేణి అధికారుల ఆర్థిక సహకారంతో ప్లాంట్ కు మరమ్మత్తు చేపించి ప్రారంభించారు. ప్రస్తుతం ప్లాంట్ తిరిగి ప్రారంభమవడంతో వెంగళరావు నగర్ ప్రజలు కౌన్సిలర్ కు ధన్యవాదాలు తెలిపారు.

# ముమ్మరంగా సామాజిక, ఆర్థిక సర్వే



**-అర్హులైన పేదలకు ఇంటి స్థలం, ఇండ్లు మంజూరు**
**-సర్వేకు సహకరించండి : కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** ఖమ్మం అర్బన్ మండలం వెలుగుమట్ల భూదాన్ భూముల్లో చేపట్టిన ఆక్రమణల తొలగింపులో ఇండ్లు కోల్పోయిన వ్యక్తుల సామాజిక, ఆర్థిక సర్వే ముమ్మరంగా జరుగుతుందని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి శనివారం తెలిపారు. జిల్లాలో 21 మంది తహసీల్దార్లకు సంబంధిత వ్యక్తుల సామాజిక, ఆర్థిక సర్వే చేపట్టి యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని శుక్రవారం ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. ఇప్పటి వరకు ఖమ్మం అర్బన్ మండలానికి చెందిన 182 మంది, ఖమ్మంజిల్లాలోని ఇతర మండలాలకు చెందిన వారు 340 మంది ఉన్నారని, రాష్ట్రంలోని ఇతర జిల్లాలకు చెందిన వారు 107 మంది, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన వారు ముగ్గురు ఉన్నట్లు తెలిపారు. సర్వే ప్రక్రియ కొనసాగుతుందని యుద్ధ ప్రాతిపదికన సర్వే జరుగుతుందని పూర్తయిన అనంతరం అర్హులకు రాష్ట్ర ప్రభుత్వ ఆదేశానుసారం నివాస స్థల పట్టాలు, ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపుకు చర్యలు చేపడతామన్నారు. సర్వేకు సంబంధించిన వ్యక్తులు వారి వారి గ్రామాల్లో అందుబాటులో ఉండి సర్వేకు సహకరించాలని కలెక్టర్ సూచించారు.

# వినియోగదారులకు టోల్ ఫ్రీ సేవలు మరింత విస్తృతం

**-సాంకేతికతతో సత్వర ఫిర్యాదులు పరిష్కారం**
**-విద్యుత్ శాఖ ఎస్ఈ శ్రీనివాసాచారి**

**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** టిజిఎన్‌పిడిసిఎల్ పరిధిలోని విద్యుత్ వినియోగదారులకు మరింత మెరుగైన సేవలను అందించేందుకు టోల్ ఫ్రీ సేవలను మరింత విస్తరించనున్నట్లు ఖమ్మం సర్కిల్ సూపరింటెండెంట్ ఇంజనీర్ ఇనుగుర్తి శ్రీనివాసాచారి శనివారం తెలిపారు. సంస్థ పరిధిలోని 17 సర్కిళ్ల విద్యుత్ వినియోగదారులు ఈ సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సాంకేతికతను అనుసంధానం చేసి అదనపు సిబ్బందిని నియమించడం ద్వారా టోల్ ఫ్రీ సేవలను మరింత పటిష్టపరిచామన్నారు. కొత్తగా వచ్చే ప్రతి ట్రాన్స్‌ఫార్మర్‌పై టోల్ ఫ్రీ నెం 1912 ముద్రించి ఉంటుందని తెలిపారు. ట్రాన్స్‌ఫార్మర్ ఫెయిల్యూర్, విద్యుత్ సరఫరాలో అంతరాయాలు, బిల్లుల్లో హెచ్చు తగ్గులు, ఫ్యూజ్ ఆఫ్ కాల్స్, విద్యుత్ మీటర్ల మార్పు, కొత్త సర్వీసుల మంజూరు, పేరు మార్పు, కేటగిరీ మార్పు, లోడ్ మార్పు తదితర సమస్యల పరిష్కారానికి వినియోగదారులు 1912ను సంప్రదించాలన్నారు. 1912 వినియోగదారులు ఫోన్ చేసిన వెంటనే ఫిర్యాదు నమోదు చేయబడుతుందని ఫిర్యాదుకు సంబంధించి సంబంధిత అధికారికి తక్షణమే పంపించడం జరుగుతుందన్నారు. ఫిర్యాదుదారునికి కూడా ఎస్ఎంఎస్ రూపంలో సమాచారాన్ని అందజేస్తారన్నారు. 1912పై వచ్చిన ఫిర్యాదులను ఉన్నత స్థాయి అధికారులు నిరంతరం సమీక్షిస్తారని ఆయన తెలిపారు.

# మాకు సొంత కార్యాలయం లేదు.. దారి చూపండి సారూ..!

**ప్రజాపక్షం/పెనుబల్లి:** పెనుబల్లి మండలంలో వంగ ముత్యాల బంజర్ (విఎం బంజర్) మేజర్ పంచాయతీలలో మొదటి స్థానంలో ఉంది. విఎం బంజర్ గ్రామం ప్రత్యేక పంచాయతీగా ఏర్పడి 2019లో పంచాయతీ ఎన్నికలు జరిగి పంచాయతీ పాలకవర్గం ఏర్పడింది. సుమారు 3,600 ఓటింగ్, సుమారు 5 వేల మంది జనాభా తో మండలంలో అగ్రస్థానంలో ఉంది. కానీ ఇంతకాలం గడుస్తున్న పంచాయతీకి సొంత కార్యాలయం లేకపోవడం ఆశ్చర్యానికి గురిచేస్తుంది. కొంత కాలం అప్పర్ ప్రైమరీ స్కూల్ ఖాళీగా ఉన్న భవనంలో పంచాయతీ పాలకవర్గం విధులు నిర్వహిస్తూ వచ్చింది. కొంత అభ్యంతరాలతో కార్యాలయం అక్కడి నుండి మారుమూల అద్దె భవనంలోకి తరలించి కార్యకలాపాలు కొనసాగిస్తున్నారు. ఈ క్రమంలో ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికలు ముగిసిన అనంతరం నూతన పాలకవర్గం ఏర్పడి అదే అద్దె భవనంలో పాలన కొనసాగిస్తూ గ్రామపంచాయతీ ప్రజలు కార్యాలయ రాకపోకలకు ఇబ్బందులకు గురవుతున్నారు. ఈ క్రమంలో సర్పంచ్ బుఖ్య ప్రసాద్ ఆధ్వర్యంలో వి ఎం బంజర్ గ్రామ సెంటర్లో నిరుపయోగంగా ఉన్న ఆర్ అండ్ బి భవన సముదాయం గ్రామ పంచాయతీ కార్యాలయ ఏర్పాటుకు అనుమతిని ఇవ్వాలని తహశీల్దార్ వీరభద్ర నాయక్ శనివారం వినతి పత్రం అందించారు. తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉత్తర్వులను అనుసరించి అద్దె భవనము నుండి కార్యాలయాన్ని ప్రభుత్వ భవనాలలోనికి మార్చవలసి ఉందని నిరుపయోగంగా ఉన్న ఆర్ అండ్ బి డిఇ కార్యాలయంలో ఏఈ, డిఈ క్వార్టర్స్ లను గ్రామ పంచాయతి కార్యాలయానికి ఉపయోగించుకొనుటకు అనుమతించాలని వినతి పత్రంలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా తహశీల్దార్ వీరభద్ర నాయక్ సానుకూలంగా స్పందించి పై అధికారులతో తెలియజేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వియ్యం బంజర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు గోగినేని రమేష్, మేకతోట్టి కాంతయ్య, మిట్టపల్లి కిరణ్ కుమార్, వంగ నిరంజన్ గౌడ్, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



# టీడీపీ ఆధ్వర్యంలో ట్రాక్టర్ రివర్స్ పోటీలు

**ప్రజాపక్షం/చింతకాని :** శ్రీ భూనీల సమేత శ్రీ చెన్నకేశవ స్వామి వారి కళ్యాణ మహోత్సవం సందర్భంగా చింతకాని టీడీపీ గ్రామశాఖ ఆధ్వర్యంలో చింతకాని , కొణిజర్ల, ముదిగొండ, మధిర , బోనకల్ ఐదు మండలాల స్థాయిలో ట్రాక్టర్ రివర్స్ పోటీలు మార్చి 2వ తేదీ సోమవారం చింతకాని రామాలయం సెంటర్‌లో నిర్వహించనున్నట్లు కమిటీ సభ్యులు బండి ప్రసాద్, పొనుగోటి రామారవు శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మొదటి బహుమతి రూ.5000, షీల్డ్ , ద్వితియ బహుమతి రూ.3000,షీల్డ్, మూడవ బహుమతి రూ.2000, షీల్డ్ , నాలుగు, ఐదు కన్సొలేషన్ బహుమతులు ఉన్నాయన్నారు. పోటీలు సోమవారం ఉదయం 10 గంటలకు ప్రారంభమవుతాయని ఎంట్రీ ఫీజు 200 రూపాయలు చెల్లించాలని, మరిన్ని వివరాలకు బండి ప్రసాద్ సెల్ నెం 9502843010, పొనుగోటి బాబురావు సెల్ నె 9014007022 నందు సంప్రదించవచ్చన్నారు.

# ఘనంగా సేవాలాల్ మహారాజ్ జయంతి





**ప్రజాపక్షం/ మధిర :** మధిర పట్టణంలోని బంజారాకాలనీ నందు తండా పెద్దల ఆధ్వర్యంలో సంత్‌శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలను శనివారం తండా పూజారి బాబ్లా ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నర్సింహారావు, మధిర మున్సిపాలిటీ చైర్‌పర్సన్ సామినేని సుజాత, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు మిరియాల రమణగుప్తా, జిల్లా నాయకులు పాటిబండ్ల సత్యంబాబు ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ లంబాడీల్లో జ్ఞాన జ్యోతి వెలిగించిన గొప్ప ఆధ్యాత్మిక గురువు, ఆరాధ్య దైవం సంపత్‌శ్రీ సేవాలాల్ మహారాజ్ అని, ప్రజల మేలు కోసం ఆయన అనేక ఉద్యమాలు చేశారని తెలిపారు. దేశమంతా చిన్నాభిన్నంగా ఉన్న బంజారా సమాజాన్ని సేవాలాల్ ఏకం చేశారని అన్నారు. ఊరికి దూరంగా అడవిలో స్థిరమైన తండా వ్యవస్థను పటిష్టం నిర్మాణం చేశారని, మూఢనమ్మకాలు, హింస, మద్యపానం తదితర వ్యసనాలకు బానిస కాకుండా స్వచ్ఛమైన జీవనం కొనసాగించాలని ఆయన బంజారాలకు హితోపదేశం చేశారని అన్నారు. బంజారా జాతి ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటేలా అహింసా సిద్ధాంతానికి పునాదులు వేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు బాణావత్ వెంకటరమణనాయక్, యన్నం కోటేశ్వరరావు, బెజ్జం రాజు, కృష్ణాపురం సర్పంచ్ భూక్య నాగ, మండల ఐఎన్టీయూసి అధ్యక్షులు కోరంపల్లి చంటి, షేక్.జహంగీర్, ప్రముఖులు పుతుంబాక శ్రీకృష్ణప్రసాద్, సామినేని రామనాథం తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు పట్టుదలతో చదవాలి

**తల్లాడ ఎంపీవో ఏనుగు సురేష్ బాబు**





**ప్రజాపక్షం/చింతకాని :** విద్యార్థులు పట్టుదలతో చదివి పదవతరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించాలని తల్లాడ మండల పంచాయతీ అధికారి ఏనుగు సురేష్ బాబు విద్యార్థులకు సూచించారు. సన్ రైజ్ అభ్యుదయ సేవా సమితి వైరా వారి ఆధ్వర్యంలో సంస్థ ఉపాధ్యక్షులు ఏనుగు శివ రాఘవ పుట్టిన రోజు సందర్భంగా లచ్చగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు పరిక్ష మెటిరీయల్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీవో సురేష్ బాబు మాట్లాడుతూ ఈ సంస్థ ద్వారా ఇప్పటి వరకు రెండు తెలుగు రాష్ట్రాల్లో పలు కార్యక్రమాలు నిర్వహించారన్నారు. విద్యార్థులు ఏకాగ్రతతో చదివి మంచి ఫలితాలు సాధించి పాఠశాలకు, గురువులకు, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కొప్పుల రజని, పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి సత్యనారాయణ, పంచాయతీ కార్యదర్శి నరేష్, బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యులు ఏనుగు సుమన్ బాబు, సంస్థ ప్రతినిధులు ఏనుగు కిరణ్ బాబు, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు , విద్యార్థులు పాల్గొన్నారు.

# పౌరహక్కుల పట్ల అవగాహన అవసరం




**ప్రజాపక్షం/చింతకాని :** పౌరహక్కుల పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని తహసీల్దార్ బాబ్జీప్రసాద్ పేర్కొన్నారు. పౌరహక్కుల దినోత్సవాన్ని పురస్కరించుకుని మండల పరిధిలోని నాగిలిగొండలో సాంఘిక సంక్షేమ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో శనివారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పౌరహక్కులు , విధులు, భాధ్యతలు పట్ల వారికి అవగాహన కల్గించారు. ఈ సందర్భంగా బాబ్జీప్రసాద్ మట్లాడుతూ అందరూ సమానమేనని, ఇంకా ఏమైనా సాంఘిక దురాచారాలు కులవివక్షత తక్కువ ఎక్కువ అనే భేదాబిప్రాయాలు ఎవరైనా చూపితే అధికారుల దృష్టికి తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఏపూరి పద్మ , సాంఘిక సంక్షేమాధికారి వెంకటేశ్వరరావు, గిర్దావర్లు జగదీష్ జీపీవో , పంచాయతీ కార్యదర్శి, గ్రామస్థులు పాల్గొన్నారు.

# విద్యార్థుల కొత్త ఆలోచన సివి రామన్ స్ఫూర్తిని ప్రతిబింభించాయి..



**ప్రజాపక్షం/ తల్లాడ :** సైన్స్‌డే సందర్భంగా విద్యార్థులు చేపట్టిన కొత్త ఆలోచనతో కూడిన ఆవిష్కరణ శాస్త్రవేత్త సివి రామ్ స్ఫూర్తిని ప్రతిబింభించాయని యూనివర్సల్ విద్యాలయం కరస్పాండెంట్ టికే.ప్రసన్నన్ అన్నారు. శనివార స్థానిక యూనివర్సల్ విద్యాలయంలో సైన్స్‌డే సందర్భంగా విద్యార్థులు వారి కొత్త ఆలోచనతో కూడిన ఆవిష్కరణలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో సైన్స్ ప్రాధాన్యతను వివరించారు. సైన్స్ పట్ల విద్యార్థులు మక్కువ పెంచుకోవాలని, మన జీవితాన్ని ఆలోచింపచేసిదిగా ఉన్న సైన్స్‌తో ఈ ప్రపంచంలో దాగి ఉన్న అనేక రహస్యాలను చేధించేందుకు సైన్స్ ప్రయోగాలు ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ టికే.మేరీసోఫియా, సైన్స్ ఉపాధ్యాయులు రాము, రమేష్, కృష్ణవేణి, మనిషా, అరుణ, రోహిణి, సమత, ఝాన్సీ, హేమలత ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# సోలార్ విద్యుత్ పవర్ ప్లాంట్ పనుల పరిశీలన



**ప్రజాపక్షం/ ఎర్రుపాలెం :** మండల పరిధిలోని రాజుపాలెం గ్రామపంచాయతీ పరిధిలో నిర్మిస్తున్న తెలంగాణ రాష్ట్రంలో మొట్టమొదటిగా సోలార్ విద్యుత్ ప్లాంట్ పనులను సర్ఫ్ కన్సల్టెంట్ శ్రీధర్ గుప్తా రెడ్ కో డిఎం పి.అజయ్ శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ త్వరలో సోలార్ విద్యుత్ ప్లాంట్ ప్రారంభోత్సవాన్ని దృష్టిలో ఉంచుకుని మండల సమైఖ్య ప్రతినిధులు, గ్రామస్తులు అధికారులతో కలిసి నిర్మాణ పనుల పరోగతిని పరిశీలించటం జరిగిందని తెలిపారు. ఈనెల 4వతేదీన జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి పవర్ ప్లాంట్ ప్రారంభించేందుకు అవసరమైన అన్ని పనులను వేగవంతంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో మండల రెడ్కో డిస్ట్రిక్ట్ మేనేజర్ పి.అజయ్‌కుమార్, డిపిఎం ఆలేటి శ్రీనివాస్, ఎడిఎ విజయచందర్, ఎఎంసి చైర్మన్ బండా రు నర్సింహారావు, డిపిఎం శ్రీనివాస్, ఎపిఎం హరినాథ్, డిఇ సాంబశివరావు, విద్యుత్ ఎఇ అనూష , సర్పంచ్ బొగ్గుల గోవర్ధన్‌రెడ్డి, వెన్నపూస కృష్ణారెడ్డి, కర్నాటి సుధాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

# ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు

**ప్రజాపక్షం/ తల్లాడ :** తల్లాడ మండలంలోని పినపాక డాన్ బాస్కో స్కూల్‌లో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. శాస్త్ర ఆవిష్కరణ పురోగతిపై చూపే ప్రగాఢమైన ప్రభావాన్ని విద్యార్థులు ప్రదర్శించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ ప్రదీప్‌రెడ్డి మాట్లాడుతూ ఈ కార్యక్రమం శాస్త్రీయ స్ఫూర్తికి అద్దం పట్టిందని, ప్రేరణాత్మక ప్రసంగాలు, ఆవిష్కరణాత్మక ప్రయోగాలు భారతదేశ నోబెల్ బహుళ గ్రహీత సర్ సివి రామన్ వారసత్వాన్ని లోతుగా పరిశీలించిందని అన్నారు. సామాన్య శాస్త్ర ఉపాధ్యాయురాలు అమల మార్గదర్శకత్వంలో విద్యార్థులు తమ ఆవిష్కరణాత్మక ప్రయోగాలను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయునీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# పిచ్చి కుక్క స్వైరవిహారం..!

**-ఎనిమిది మందిపై దాడి చేయటంతో తీవ్ర గాయాలు**
**-బాధితులను పరామర్శించిన డీపీవో, డీయంఅండ్‌హెచ్‌వో**



**ప్రజాపక్షం/నేలకొండపల్లి :** ఓ పిచ్చి కుక్క శనివారం సైర్వ విహారం చేసి, 8 మందిని గాయపరిచింది. స్థానికుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. ఖమ్మం జిల్లా, నేలకొండపల్లి మండలం లోని ముజ్జుగూడెం లో శనివారం పిచ్చి కుక్క సైర్వ విహారం చేయటంతో ప్రజలు పరుగులు తీశారు. గ్రామంలో రహదారి వెంట ఉన్న బీ.వెంకటేశ్వర్లు (65), అక్బర్ (16), బుర్రయ్య (65), అక్షయకుమార్ (19), జాహిద్ (9). ఎస్.కె. రెహాన్(12), వీరయ్య (70) లపై దాడి చేసి విచక్షణారహితంగా గాయపరిచింది. రోడ్ల వెంట వెళ్లే వారి పై పిచ్చి కుక్క దాడి చేసేందుకుదూసుకొస్తుండటంతో ప్రజలు పరుగులు తీశారు. గ్రామస్తులు వెంటపడటంతో ఆచార్లగూడెం వైపు పరుగులు తీసింది. అదే సమయంలో ఆచార్లగూడెం కు చెందిన యాదయ్య (45) వాకింగ్ కు వస్తుండటంతో వెంటపడి తీవ్రంగా గాయపరిచింది. స్థానిక యువత పిచ్చి కుక్క వెంట పడి హతమార్చటంతో ప్రజలు ఊపిరిపీల్చుకున్నారు. బాధితులను స్థానిక ప్రభుత్వ హాస్పిటల్ లో చేర్పించి వైద్యం అందిస్తున్నారు. కాగా వీరయ్య అనే వ్యక్తి కి తీవ్ర గాయాలు కావటంతో ప్రధమ చికిత్స చేయించి ఖమ్మం ప్రభుత్వ హస్పిటల్ కు తరలించారు. విషయం తెలుసుకున్న జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి జిల్లా అధికారులను అప్రమతం చేశారు. వెంటనే జిల్లా వైద్యా ఆరోగ్య శాఖాధికారి డాక్టర్.రామారావు, జిల్లా ఆసుపత్రుల సమన్వ అధికారి డాక్టర్ కె.రాజశేఖర్, జిల్లా పంచాయతీ అధికారి రాంబాబు, డివిజనల్ పంచాయతీ అధికారి విజయలక్ష్మి లు బాధితులను పరామర్శించారు. వైద్య సేవలు గురించి అడిగి తెలుసుకున్నారు. అవసరమైన ఇంజక్షన్లు, మందులను సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు. అనంతరం ముజ్జుగూడెం గ్రామాన్ని సందర్శించి వివరాలు సేకరించారు. కుక్కల నివారణ కు తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. వీధి కుక్కలను పట్టించి సుదూర ప్రాంతాలకు తరలించాలని ఆదేశించారు. అన్ని శాఖల అధికారులు అప్రమతంగా ఉండాలని ఆదేశించారు. పంచాయతీ సర్పంచ్ కు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ యం.యర్రయ్య, వైద్యాధికారి డాక్టర్.మంగళ, ఆయా పంచాయతీ సర్పంచ్ లు శీలం వెంకటలక్ష్మి, కొలికపొంగు ఉప్పలమ్మ, బొడ్డు వసంత,పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.




# దోషులను కఠినంగా శిక్షించాలి : విద్యార్థి సంఘాలు



**ప్రజాపక్షం/పాల్వంచ :** పాల్వంచలోని గిరిజన కళాశాల బాలికల వసతి గృహంలో మైనర్ విద్యార్థిని గర్భధారణ ఘటనలో అధికారుల నిర్లక్ష్యంపై సమగ్ర విచారణ చేపట్టి దోషులను కఠినంగా శిక్షించాలని ఏఐఎస్ఎఫ్,ఎస్ఎఫ్ఐ, డివిఎస్ఎఫ్ఐ నాయకులు డిమాండ్ చేశారు. వసతి గృహం దగ్గర శనివారం వారు మాట్లాడుతూ బాలిక గర్భధారణ అత్యంత సున్నితమైన అంశమన్నారు. వసతి గృహంలో ఉంటూ ఓ ప్రవేటు కళాశాలలో విద్యనభ్యసిస్తున్న ఓ మైనర్ విద్యార్థిని గర్భవతిగా మారిన విషయం నెలలుగా సంభంధిత అధికారుల దృష్టికి రాకపోవటం దారుణమని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థులను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాల్సిన అధికారుల నిర్లక్ష్యానికి పరాకాష్ట అని మండిపడ్డారు. వారు విద్యార్థులను పట్టించుకోవటం లేదని అర్థం అవుతున్నదని చెప్పారు. వసతి గృహంలో ఉంటున్న మైనర్ బాలికల ఆరోగ్యం, భద్రత, నైతిక పరిరక్షణ, సంక్షేమం పూర్తి బాద్యత వసతి గృహ సంక్షేమ అధికారి, ఏఎన్ఎంలదేనన్నారు. వారికి ఏమైనా వారే బాద్యత వహించాల్సి ఉంటుందన్నారు. విద్యార్థుల మానసిక ఆరోగ్య రికార్డులు, ఆరోగ్య పర్యవేక్షణ, కౌన్సిలింగ్ మరియు వైద్య చికిత్సలు సక్రమంగా నిర్వహించలేదని ఆరోపించారు. దీనితోనే విద్యార్థిని గర్భధారణ వంటి కీలక పరిస్థితి సమయానికి గుర్తించలేదని అన్నారు. గతంలో సైతం ఇదే వసతి గృహంలో ఉంటూ చదువుకొంటున్న ఓ మైనర్ గిరిజన విద్యార్థిని గర్భం దాల్చిన ఘటన సమాచారం వెలుగులోకి రావడం సంస్థాగత పర్యవేక్షణలో తీవ్రమైన లోపాలు ఉన్నాయనే అనుమానాలకు మరింత బలం చేకూరుస్తుందన్నారు. ఆ సమయంలో సైరన చర్యలు తీసుకోకపోవటం వలన తిరిగి పునరావృతమవుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. వసతి గృహంలో బాలికల సంరక్షణ కేవలం కాగితాలకే పరిమితమైనదని విమర్శించారు. క్షేత్ర స్థాయిలో వసతి గృహ అధికారులు పట్టించుకోవటం లేదన్నారు. వాస్తవాలకు వసతి గృహాలు సత్యదూరంగా ఉన్నాయని ఉన్నతాధికారులు స్పంధించి అధికారుల నిర్లక్ష్యం, బాద్యతారాహిత్యంపై కఠొన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బాదిత మైనర్ విద్యార్థినికి తక్షణ వైద్య సహాయం, మానసిక కౌన్సిలింగ్ చట్టపరమైన రక్షణ కల్పించాలన్నారు. జిల్లాలోని గిరిజన బాలికల వసతి గృహాల్లో ఆరోగ్య పర్యవేక్షణ, భద్రతా వ్యవస్థలను బలోపేతం చేయాలని సూచించారు. మైనర్ బాలికల గౌరవం, భద్రత మరియు భవిష్యత్‌కు సంభంధించిన సున్నితమైన అంశాలుగా గుర్తించి ప్రభుత్వం, సంభంధిత అధికారులు తగు విచారణ చేసి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. నాయకులు వరక అజిత్‌భయ్యా, అభిమన్యు, చెరుకూరి రామ్‌చరణ్, గుండాల సృజన్‌లు పాల్గొన్నారు.

# ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు



**ప్రజాపక్షం/భద్రాచలం :** స్థానిక ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల్లో నోబెల్ బహుమతి గ్రహీత అయిన సివి రామన్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ డా. జాన్ మిల్టిన్ మాట్లాడుతూ సివి రామన్ కాంతిపై చేసిన పరిశోధనకు గానూ 1930వ సం.లో నోబెల్ బహుమతి వచ్చిందని తెలిపారు. విద్యార్థులంతా సివి రామన్‌ను ఆదర్శంగా తీసుకుని ఉన్నతస్థానానికి చేరాలని ఆకాంక్షించారు. జాతీయసైన్స్ దినత్సోవం సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులు రంగోలి, వక్తృత్వ, వ్యాసరచన, పోస్టర్ ప్రజెంటేషన్ పోటీలు నిర్వహించగా, గెలుపొందిన విద్యార్థినీ విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో సైన్స్ విభాగం అధిపతులు, కళాశాల అధ్యాపక బృందం, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




**క్రాంతి విద్యాలయంలో...**

పాఠశాల కరస్పాండెంట్ పానుగంటి సమత అధ్యక్షతన శనివారం సైన్స్ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సైన్స్ పై విద్యార్థులకు పలు రకాల పోటీలు నిర్వహించారు. సౌరశక్తి వినియోగం, నీటి సంరక్షణ, పర్యావరణ పరిరక్షణ, ఆరోగ్య శాస్త్రం వంటి వాటిపై విద్యార్థులు చేసిన ప్రాజెక్టులు అందర్నీ ఆకట్టుకున్నాయి. సైన్స్ అనేది కేవలం పాఠ్య పుస్తకాలకే పరిమితం కాకుండా సృజనాత్మకత, పరిశోదనాత్మకత విజ్ఞానం మన జీవన విధానాన్ని మార్చే శక్తి, ప్రతి విద్యార్థి ప్రశ్నించడం, పరిశీలించడం ప్రయోగించడం నిజ జీవితంలో ఎలా ఉపయోగ పడుతుందో ఉపాధ్యాయులు సులభమైన ఉదాహరణలతో వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రథానోపాధ్యాయురాలు హిమ, శిల్ప, అధ్యాపక, అధ్యాపకేతర బృందంతో పాటు విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# నియోజకవర్గంలో నేడు మంత్రి పొంగులేటి పర్యటన



**ప్రజాపక్షం/భద్రాచలం :** రెవెన్యూ, సమాచార శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి నేడు భద్రాచలం నియోజకవర్గంలో పర్యటించనున్నారు. ఈ పర్యటన అధికారికంగా ఖరారైంది. ముందుగా చర్ల మండల కేంద్రంలో 30 పడకల ఆస్పత్రికి శంకుస్థాపన చేస్తారు. అనంతరం భద్రాచలం, దుమ్ముగూడెం, చర్ల మండలాలకు చెందిన నూతన సర్పంచ్‌లకు చర్లలోని కేఎన్ఆర్ గార్డెన్‌లో నిర్వహించే సన్మాన కార్యక్రమానికి హాజరుకానున్నారు. సాయంత్రం భద్రాచలం సబ్ కలెక్టర్ కార్యాలయ ఆవరణలోని సమావేశ మందిరంలో శ్రీరామ నవమి ఏర్పాట్లపై అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించనున్నారు.

# సొంత నిధులతో వాటర్ ప్లాంట్



**ప్రజాపక్షం/నేలకొండపల్లి :** ప్రజల దాహర్తి ని తీర్చేందుకు సొంత నిధులతో వాటర్ ప్లాంట్ ను ఏర్పాటు చేస్తున్నట్లు అమ్మగూడెం పంచాయతీ సర్పంచ్ పొట్ట లక్ష్మి చంద్రశేఖర్ పేర్కొన్నారు. మండలం లోని అమ్మగూడెం పంచాయతీ లో మాజీ సర్పంచ్ పొట్ట రామారావు జ్ఞాపకార్థం రూ.5 లక్షలతో వెంకటేశ్వర గార్డెన్ ఎండీ పొట్ట చంద్రశేఖర్ తన అన్న పేరుతో సొంతంగా ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్ ను సర్పంచ్ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా అమె మాట్లాడారు. ప్రజల దాహర్తి ని తీర్చేందుకు తమ కుటుంబం సొంత నిధులతో వాటర్ ప్లాంట్ ద్వారా మంచినీటి ని అందించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వేణు, వార్డు సభ్యులు భవాని, కళ్యాణి, కె.వెంకటేశ్వర్లు, నరసయ్య, చంద్రశేఖర్, అడపాల రవీందర్, రామారావు, నాగేశ్వరరావు, కే.సత్యం. వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సైన్స్ డే వేడుకలు




**ప్రజాపక్షం/పాల్వంచ :** పాల్వంచ పట్టణ, మండల పరిధిలోని పలు పాఠశాలల్లో శనివారం ఘనంగా సైన్స్‌డే వేడుకలు నిర్వహించారు. పాల్వంచ పట్టణ పరిధి కొమ్ముగూడెం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన సైన్స్ ఎగ్జిబిషన్‌ను పాఠశాల హెచ్‌ఎం, పరీక్షల కన్వీనర్ ఎస్. మాధవరావు ప్రారంభించారు. విద్యార్థులు తయారు చేసిన సైన్స్ ఎగ్జిబిట్స్ మరియు ప్రభుత్వం అందించిన సైన్స్ మెటీరియల్ ను అభినందించారు. భారతీయ శాస్త్రవేత్త సర్ సివి.రామన్ రామన్ ఎఫెక్ట్ ఆవిష్కరించిన సంధర్భంగా ప్రతీ ఏడాది ఫిబ్రవరి 28వ, తేదీని సైన్స్‌డేగా ప్రభుత్వం ప్రకటించినదని తెలిపారు. సైన్స్ మానవాళి మనుగడకు ఎంతో ఉపయోగపడుతుందని చెప్పారు. సైన్స్‌ను చెడుకు ఉపయోగిస్తే విశ్వమానవాళి వినాశనానికి దారి తీస్తుందన్నారు. స్వాతంత్రానంతరం భారతదేశం సైన్స్‌తో పాటు అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో దూసుకుపోతున్నదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాద్యాయులు, విద్యార్థులు, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బ్రిలియంట్‌లో ఘనంగా సైన్స్ దినోత్సవం



**ప్రజాపక్షం/బూర్గంపాడు:** స్థానిక బ్రిలియంట్ విద్యాసంస్థల నందు జాతీయ సైన్స్ డేను విద్యార్థులు ఘనంగా నిర్వహించారు. ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 28న జాతీయ సైన్ దినోత్సవాన్ని సర్ సివి రామన్ తన ప్రసిద్ధ రామన్ ఎఫెక్ట్ ఆవిష్కరణను ధ్రువీకరించి జ్ఞాపకార్థం విద్యార్థుల్లో శాస్త్ర సాంకేతిక దృక్పథాన్ని పెంపొందించడానికి సైన్స్ డేని ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమాన్ని బ్రిలియంట్ విద్యాసంస్థల ఛైర్మన్ డాక్టర్ బిఎన్ఆర్ రిబ్బన్ కట్ చేసి కార్యక్రమాన్ని ప్రారంభించి ప్రాజెక్ట్ నమూనాలను పరిశీలన చేసి విద్యార్థులను ప్రశ్నలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం డాక్టర్ బిఎన్ఆర్, ఉపాధ్యాయులు విద్యార్థులు నమూనాలను పరిశీలిన చేసి ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను ప్రధానం చేశారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# నిరుపేదలకు అండగా మేవా కమిటీ

**-ఇద్దరు ఒంటరి మహిళలకు రూ 20వేల ఆర్థిక సహాయం**



**ప్రజాపక్షం/బూర్గంపాడు:** మానవతా దృక్పథంతో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న ముస్లిం ఎంపవర్మెంట్ వెల్ఫేర్ అసోసియేషన్(మేవా)వెల్ఫేర్ సొసైటీ మరోసారి తన సామాజిక బాధ్యతను చాటుకుంది. పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా సారపాక గ్రామ పంచాయితీ పరిధిలో నివసిస్తున్న ఇద్దరు నిరుపేద ఒంటరి మహిళలకు మొత్తం రూ 20వేలను ఆర్థిక సహాయం అందజేసింది. బసప్ప క్యాంప్‌కు చెందిన జాహేరా బేగం పక్షవాతం(పెరాలసిస్)వ్యాధితో తీవ్రంగా బాధపడుతూ వైద్య చికిత్సకు ఇబ్బందులు పడుతున్నారు. ఆమెకు వైద్య ఖర్చుల నిమిత్తం రూ 10వేలను కమిటీ సభ్యులు అందించారు. అలాగే సారపాక గ్రామానికి చెందిన అమీనా కూలి పనులు చేస్తూ జీవనం సాగిస్తున్నారు. నివసించేందుకు సరైన ఇల్లు లేకపోవడంతో ఇంటి నిర్మాణం ప్రారంభించి మధ్యలోనే అపాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఆమెకు ఇంటి నిర్మాణం పూర్తి చేసుకునేందుకు రూ 10వేలను ఆర్థిక సహాయం అందించారు. ఈసందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ రంజాన్ మాసం దానధర్మాలకు ప్రతీక, ఈ నెలలో ఇప్పటి వరకు ముగ్గురికి ఆర్థిక సహాయ సహకారాలు అందించాము. ముందు కూడా అవసరమైన వారికి అండగా నిలుస్తాం అని తెలిపారు. కమిటీకి సహకరిస్తున్న సభ్యులకు, దాతలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో కమిటీ అధ్యక్షులు మహమ్మద్ ముస్తఫా, ప్రధాన కార్యదర్శి జహీర్ పాషా, దావత్ మజ్జిద్ కమిటీ అధ్యక్షులు మహబూబ్ ఖాన్, సభ్యులు సోహెల్ పాషా, అక్బర్, హాఫీజ్, సైదుద్దీన్, గ్రామ పెద్దలు గుల్ మొహమ్మద్, మజీద్ సాబ్, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా అభివృద్ధిలో కలెక్టర్ జితేష్ వి పాటిల్ సేవలు అభినందనీయం

**ప్రజాపక్షం/ కొత్తగూడెం :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అభివృద్ధిలో ఒక ప్రత్యేక అధ్యాయంగా నలిచిన పరిపాలన జిల్లా కలెక్టర్ జితేష్ విపాటిల్‌ది. 2024 జూలై 16న జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన ఆయన రాముని దర్శనానికి వెళుతుండగా బూర్గంపాడు సమీపంలో ప్రమాదం జరిగి గాయపడిన క్షతగ్రాత్రులను స్వయంగా తన వాహనంలో ఆస్పత్రికి తరలించారు. 26 ఫిబ్రవరి 2026 వరకు తన పదవీ కాలంలో జిల్లా సమగ్రాభివృద్ధి దిశగా స్పష్టమైన విజన్‌తో ముందుకు నడిపించారు. వ్యవసాయ, గిరిజన సంక్షేమం, యువత సాధికారిత, విద్యా ఆరోగ్య రంగాలు, పర్యావరణ పరిరక్షణ, పర్యటాకం, రహదారి మౌళిక వసతులు వంటి ప్రతివిభాగంలో సమన్వయంతో ప్రణాళికా బద్ధంగా చర్యలు చేపట్టి అభివృద్ధిని ప్రజల దైనందన జీవితాలకు చేరువ చేశారు. తన పరిపాలన పారదర్శకం, ఫలితాల ఆధారిత అమలు, ప్రజలతో మమేకం, శాఖల సమన్వయం, 24 గం. అందుబాటు, క్షేత్ర స్థాయి పర్యటనల ద్వారా ప్రత్యక్ష పర్యవేక్షణ వంటి అంశాలు ప్రత్యేక గుర్తింపును తెచ్చిపెట్టారు. యాస్పిరేషన్ జిల్లా పురోగతిలో మూడు జాతీయ అవార్డులు గవర్నర్ చేతుల మీదుగా రాష్ట్ర సంపూర్ణ అభియాన్ అవార్డు, నేషనల్ జియోస్పెషియల్ ప్రాక్టీషనర్ అవార్డు, జల సంచయ్ జల్ జాగీదారీ అవార్డులు సాధించారు. ఆయన సమర్థ నాయకత్వానికి


(ఫైల్)

నిదర్శనంగా పరిపాలన నిలిచింది.

జిల్లా ప్రజల్లో చెరగని ముద్ర : కలెక్టర్ జితేష్ వి పాటిల్ జిల్లా ప్రజల గుండెల్లో చెరగని ముద్రను వేసుకున్నారు. ఆయన బదిలీ పై వెళుతుండగా పలు హృదయాలు బరువెక్కాయి. సామాన్యుల నుండి అధికారులతో పాటు అందర్నీ కలుపుకుని పోయే వ్యక్తిత్వం ఉన్న ఆయన బదిలీ పై వెలుతుండటంతో ఆదరికీ బాదకలిగిస్తోంది. జిల్లాను అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లడమే కాకుండా పేద, మధ్య తరగతి, చిన్న, సన్నకారు రైతులు ఆర్థిక పురోగతి సాధించడంలో ఆయన చేసి కృషి అభినందనీయం అంటూ పలువురు ప్రశంశిస్తున్నారు.

## ఎబిసిలో జాతీయ సైన్స్ దినోత్సవం

**-ప్రారంభించిన శ్రీసిటీ ఛైర్మన్ వెంకట్రావు**






**ప్రజాపక్షం/ ఖమ్మం :** ఖమ్మం రూరల్ మండల పరిధిలోని శ్రీసిటీలో గల ఎబిసి అవెన్యూ పాఠశాలలో శనివారం జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా విద్యా, విజ్ఞాన ప్రదర్శనను ఏర్పాటు చేశారు. ఈ ప్రదర్శనను శ్రీసిటీ ఛైర్మన్ గరికపాటి వెంకట్రావు ప్రారంభించారు. పాఠశాల ప్రాంగణంలో విద్యార్థులు అబ్బురపరిచేవిధంగా పలు వైజ్ఞానిక నమూనాలను ప్రదర్శించారు. ఈ సందర్భంగా గరికపాటి వెంకట్రావు మాట్లాడుతూ పసి వయస్సులోనే విద్యార్థులు ఎంతో సృజనాత్మకతతో కూడిన శాస్త్రీయ ధృక్పథాన్ని కనబర్చారన్నారు. రసాయనిక చర్య, గర్భస్థ శిశువు రూపాంతరం తదితర ప్రదర్శనలు ఆకట్టుకున్నాయని వెంకట్రావు తెలిపారు. గణిత విభాగానికి సంబంధించి విద్యార్థులు ప్రదర్శించిన పలు ప్రదర్శనలు ఆకట్టుకుంటున్నాయని భవిష్యత్తులో ఎబిసి అవెన్యూ పాఠశాలలో మరిన్ని విద్య, వైజ్ఞానిక ప్రదర్శనలు నిర్వహించాలని ఆయన ఆకాంక్షించారు. బాలలు మరింత మేథస్సు పెంపొందించుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ అరుణ, ప్రిన్సిపాల్ నాగమణి తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు ఇల్లు కట్టిచ్చిన ఘనత కాంగ్రెస్‌దే..

**రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు రామసహాయం నరేష్ రెడ్డి**

**ప్రజాపక్షం/తిరుమలాయపాలెం :** దేశంలో స్వాతంత్రం సిద్ధించి 79 సంవత్సరాలు గడుస్తున్న దేశంలో ఇప్పటికి పేదవారికి ఇల్లు లేక ఎందరో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేదవారికి అప్పటికి ఇప్పటికీ ఇండ్లు నిర్మించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వం దేనాని రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు రామ సహాయం నరేష్ రెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి



వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటి అమలు చేసుకుంటూ వస్తుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, స్థానిక పాలేరు శాసనసభ్యులు రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ప్రతి పేద వారికి సొంత ఇంటి కల సహకారం చేసేందుకు ఆయన దృఢ సంకల్పంతో ఉన్నారని ఆయన అన్నారు. మొదటి విడతలో తిరుమలయపాలెం మండలానికి మొత్తం 808 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కాగా మంజూరైన ఇల్లు కూడా పూర్తికా వస్తున్నాయని కొన్ని గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకున్న లబ్ధిదారులు గృహప్రవేశం కూడా చేశారని ఆయన తెలిపారు. స్థానిక పాలేరు శాసనసభ్యులు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో పాలేరు నియోజకవర్గంలోని నాలుగు మండలాల్లోని అన్ని గ్రామాలలో వందల కోట్లతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కృషి చేస్తున్నారని అన్నారు. రానున్న రోజుల్లో అర్హులైన లబ్ధిదారులకు రెండో విడత మూడో విడతల్లో అందరికీ ఇందిరమ్మ ఇండ్లు అందుతాయని ఎవరు అధైర్య పడద్దని తెలిపారు. తిరుమలాయపాలెం మండలంలో మొత్తం 808 ఇండ్లు మంజూరు కాగా 730 ఇండ్లకు గాను ఇప్పటికీ ప్రభుత్వం అందించిన ఇందిరమ్మ బిల్లులు 20 కోట్ల 20 లక్షల రూపాయలు అందించిందని తెలిపారు. లబ్ధిదారుల నిర్మించుకున్న ఇందిరమ్మ ఇల్లు ఎంతో చూడముచ్చటగా ఉన్నాయని తెలంగాణ ప్రభుత్వం ఒక ఇంటికి సుమారు ప్రత్యేకంగా పరోక్షంగా ఆరు లక్షల రూపాయలు అందిస్తుందని ఆయన వివరించారు. అర్హులైన ప్రతి ఒక్కరు ఇందిరమ్మ ఇంటిని నిర్మించుకోవాలని ఆయన కోరారు.

## ఎంఎల్‌ఏ జారేకు సమస్యలపై వినతి

**ప్రజాపక్షం/ములకలపల్లి:**జగన్నాధపురం రైతు వేదికలో కళ్యాణ లక్ష్మీ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి అశ్వారావుపేట ఎంఎల్‌ఏ జారే ఆదినారాయణ హాజరై, కళ్యాణ లక్ష్మీ చెక్కులను పంపిణీ చేశారు. ఈసందర్భంగా రాచన్నగూడెం సర్పంచ్ మడకం విజయ ఎంఎల్‌ఏ జారే ఆదినారాయణకు రాచన్నగూడెం గ్రామ పంచాయితీలోని పలు సమస్యలపై వినతి పత్రం అందజేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రధానంగ రాచన్నగూడెం గ్రామ పంచాయితీ బిల్డింగ్ నిర్మాణం నిధుల లేమితో అసంపూర్తిగా మిగిలిపోయిందని, నిధులు మంజూరు చేయించి పంచాయితీ కార్యాలయం నిర్మాణానికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. అదే విధంగా రాచన్నపేట, రాచన్నగూడెం, మోటుగూడెం గ్రామాలలో ఉన్నటువంటి పాఠశాలలకు కాంపౌండ్ వాల్స్ మంజూరు చేయాలని, పంచాయితీ



పరిధిలో ఉన్న గ్రామాల్లోని అంతర్గత రోడ్లకు సీసీ రోడ్లు మంజూరు చేయాలన్నారు. కొత్త జిన్నెలగూడెం నుండి రాచన్నపేట వరకు మంజూరైన బీటీ రోడ్డును త్వరితగతిన పూర్తి చేయాలని, అదే విధంగా మోటుగూడెం గ్రామంలో గృహావసరాలకు విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేయాలని, వలస ఆదివాసీ గ్రామాలలో వున్నటువంటి మంచినీటి సమస్యలను పరిష్కరించాలని, పంచాయితీ పరిధిలో ఉన్నటువంటి అంగన్వాడీ, ఆశ, మల్టీ పర్పస్ వర్కర్స్‌కు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని, జగన్నాధపురం నుండి మోటుగూడెం ప్రదాన రహదారిపై కొత్త జిన్నెలగూడెం మోటుగూడెం మధ్యలో 2004లో నిర్మించిన బ్రిడ్జ్ కృంగిపోయినందున భవిష్యత్ ప్రమాదాలను దృష్టిలో పెట్టుకుని బ్రిడ్జి మరమ్మతులు చేయించాలని వినతి పత్రంలో పేర్కొనడం జరిగిందన్నారు.

## పాత టివికి బదులు కొత్త టివి ఇవ్వండి

**-వినియోగదారుల ఫోరం తీర్పు**

**ప్రజాపక్షం/ఖమ్మం లీగల్ :** పనిచేయని టివిని విక్రయించిన కేసుకు సంబంధించి వినియోగదారుల వివాద పరిష్కార కమిషన్ పాత టివికి బదులు కొత్త టివి ఇవ్వడంతో పాటు మానసిక వేదనకు రూ. 10వేలు, న్యాయ ఖర్చులకు రూ. 10వేలు చెల్లించాలని తీర్పునిచ్చారు. వివరాల్లోకి వెళితే... కొణిజర్ల మండలం తనికెళ్ల గ్రామానికి చెందిన తుప్పతి మల్లికార్జున్‌రావు శాంసంగ్ ఎల్ ఈడి టివి కొనుగోలు చేశాడు. మొదటి రోజు నుండి అది సరిగ్గా పనిచేయకపోవడంతో పలు మార్లు ఫిర్యాదు చేశాడు. ఫిర్యాదుకు డీలర్ స్పందించకపోవడంతో న్యాయవాది బండారు నరేష్ ద్వారా వినియోగదారుల ఫోరాన్ని ఆశ్రయించాడు. కేసు పూర్వాపరాలను పరిశీలించిన వినియోగదారుల ఫోరం కమిషన్ ఇంచార్జ్ ఛైర్మన్ లలిత, సభ్యురాలు మాధవిలత శనివారం పైన పేర్కొన్నవిధంగా తీర్పునిచ్చారు.

## ఎక్సలెంట్‌లో ఘనంగా సైన్స్‌డే వేడుకలు

**ప్రజాపక్షం/అశ్వాపురం:** అశ్వాపురంలోని ఎక్సలెంట్ ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో శనివారం జాతీయ విజ్ఞాన దినోత్సవం(సైన్స్ డే) వేడుకలు ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రాంగణం మొత్తం శాస్త్రీయ ఆవిష్కరణలతో కళకళలాడింది. విద్యార్థులు తమ సజృనాత్మకత, పరిశోధనా తపన, విజ్ఞాన నైపుణ్యాలను ప్రదర్శిస్తూ రూపొందించిన పరికరాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ లెనిన్ విజయ్ కుమార్ మాట్లాడుతూ భారతదేశ గర్వకారణమైన శాస్త్రవేత్త సివి రామన్ రామన్ ఎఫెక్ట్‌ను కనుగొన్న ఫిబ్రవరి 28వ తేదీని జాతీయ విజ్ఞాన దినోత్సవంగా జరుపుకుంటామని తెలిపారు. అనంతరం పాఠశాలలో



ఏర్పాటు చేసిన సైన్స్ ఎగ్జిబిషన్‌లో విద్యార్థులు తయారు చేసిన పలు వైజ్ఞానిక పరికరాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈకార్యక్రమంలో సైన్స్ ఉపాధ్యాయురాలు విద్యార్థులకు అందించిన మార్గదర్శకత విశేషంగా నిలిచింది. పాఠ్యాంశాల్లోని సైన్స్ సూత్రాలను సులభంగా అర్థమయ్యే విధంగా బోధించి, ప్రతి విద్యార్థి ఒక ప్రాజెక్ట్ రూపొందించేలా ప్రోత్సహించారు. పరికరాల తయారీలో అవసరమైన సామగ్రి ఎంపిక నుండి ప్రదర్శన వరకు ప్రతి దశలో సహకరించి, శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించేందుకు కృషి చేశారు. పుస్తకాల్లో నేర్చుకున్న పాఠాలను చేతికందే ప్రయోగాలుగా మార్చితేనే అసలు విజ్ఞానం వస్తుందని విద్యార్థులకు తెలియజేశారు. ఈకార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎఫ్‌ఎం బాలమేళా 2.0లో విద్యార్థుల ప్రతిభకు వేదిక

**ప్రజాపక్షం/ఆళ్లపల్లి:** మండలంలోని విద్యావనరుల కేంద్రంలో నిర్వహించిన ఎఫ్‌ఎం బాలమేళా 2.0 కార్యక్రమం విద్యార్థుల ప్రతిభకు అద్భుత వేదికగా నిలిచింది. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి కే శాంతారావు మాట్లాడుతూ పోటీ పరీక్షల ద్వారా విద్యార్థుల్లో దాడి



ఉన్న సృజనాత్మకత, నైపుణ్యాలను వెలికి తీయవచ్చని తెలిపారు. జిల్లా స్థాయిలో నిర్వహించబడుతున్న ఈ ఎఫ్‌ఎం బాలమేళా కార్యక్రమంలో వివిధ పాఠశాలల విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. మండల స్థాయిలో తమ ప్రతిభను నిరూపించుకున్న విద్యార్థులు విజేతలుగా నిలిచి తదుపరి దశకు అర్హత సాధించారు. విద్యార్థుల ఆత్మవిశ్వాసం, ఆలోచనా శక్తి ప్రదర్శన నైపుణ్యం ఈ కార్యక్రమంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈకార్యక్రమంలో జెడ్‌పిహెచ్‌ఎస్ మర్కోడ్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు బి బాబు, డీఆర్‌పీఎల్ రాందాస్, ఎంఆర్‌పీ ఈ హాతిరాం, ఏ రామకృష్ణ, ఎం శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు కవిత, పార్వతి, సువర్ణ, బొజ్జ రాజా, విజయ, తదితరులు పాల్గొని విద్యార్థులను ప్రోత్సహించారు.

## గంజాయి పట్టివేత

**- నలుగురు వ్యక్తులు అరెస్ట్**

**ప్రజాపక్షం/భద్రాచలం :** పట్టణంలోని ఆర్‌టిఏ చెక్‌పోస్టు వద్ద 20 కేజీల గంజాయిని ఎక్సైజ్ అధికారులు పట్టుకున్నారు. మోతుగూడెం నుండి భద్రాచలం మీదుగా హైదరాబాద్‌కు అక్రమంగా తరలించుకుపోతున్న సమాచారాన్ని తెలుసుకున్న ఎక్సైజ్ అధికారులు వాహనాల తనిఖీలు




చేస్తుండగా అనుమానాస్పదంగా వస్తున్న టిజి 23 1591 నెంబర్ గల షిఫ్ట్ డిజైర్ కారుతో పాటు రెండు మోటార్ సైకిళ్లు ఆపి సోదాలు చేయగా వారి వద్ద 20.05 కేజీల ఎండు గంజాయి లభ్యంమైంది. కారుతో పాటు రెండు మోటార్ సైకిళ్లు, నాలుగు సెల్‌ఫోన్లను స్వాదీం చేసుకున్న అధికారులు నలుగురు వ్యక్తులను అదుపులోనికి తీసుకుని రిమాండ్‌కు తరలించారు. ఈ సోదాల్లో ఎక్సైజ్ సిఐ రహీమున్నీసా బేగం, అల్లూరి సీతారామరాజు, సిబ్బంది అలీం, బాబు, వీరబాబు, లలిత, నీలవేణి, రాకేష్, కిరణ్, సుజాత, మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

## ఈ విజయం పలువురికి ఆదర్శం

**ప్రజాపక్షం/ కొత్తగూడెం :** గ్రంధాలయంపై ఆధారపడి చదివి సింగరేణిలోఅసిస్టెంట్ ఇంజనీరుగా ఉద్యోగం సాధించిన విజయ ప్రస్థానం పలువురికి ఆదర్శమని, ఇంలాటి ఘటనలు గ్రంధాలయాలపై మరింత నమ్మకం కలిగేలా చేస్తాయమని గ్రంధాలయ



చైర్మన్ పసుపులేటి వీరబాబు అన్నారు. ఈ మేరకు శనివారం ఉద్యోగం సాధించిన బానోత్ నరేష్‌ను గ్రంధాలయ ఆవరణలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు చదువు ఒక్కటే మనిషి జీవన శైలిని మార్చగలదని, అలాంటి చదువును నమ్ముకుని ముందుకు సాగిన వారు ఓటమి పాలైన దాఖలాలు లేవన్నారు. అనంతరం కార్యదర్శి కరుణకుమారి మాట్లాడుతూ పట్టుదలతో చదివిన నాడు విజయం దానంతకి అదే వరిస్తుందని, ప్రతీ ఒక్కరూ సింగరేణి ఉద్యోగం సాధించిన నరేష్‌ను ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆఫీస్ ఇంచార్జ్ నవీన్‌కుమార్, గ్రంధపాలకురాలు మణిమృదుల, సిబ్బంది, పాఠకులు, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.